# ఉషోదయం కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం
# 94400 32356 కు ఫోన్ చేస్తే సమస్య పరిష్కరిస్తా
# 15 వార్డు కౌన్సిలర్ చిట్యాల అనంతరెడ్డి

వికారాబాద్ బ్యూరో 25 డిసెంబర్ ప్రజా పాలన : వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని 15 వ వార్డు కౌన్సిలర్ చిట్యాల అనంతరెడ్డి అన్నారు. ప్రతి ఆదివారం నిర్వహించే ఉషోదయం కార్యక్రమంలో భాగంగా 15వ వార్డుకు సంబంధించిన ప్రతి కాలనీలోని అపరిష్కృత సమస్యలను 94400 32356కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. ఉదయం 5:30 గంటల నుండి 10:30 గంటల వరకు ఉషోదయం కార్యక్రమంలో భాగంగా గల్లి గల్లి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. లాలాగూడ ఫ్రెండ్స్ కాలనీ కమలానగర్ సాకేత్ నగర్ లో క్షేత్రస్థాయిలో పర్యటించి అపరిష్కృత సమస్యలను గురించి ఆరా తీశానని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా క్రిస్మస్ జన్మదిన అన్ని పురస్కరించుకొని లాలాగూడ ప్రాంతానికి వెళ్లి క్రిస్టియన్ సోదర సోదరీమణులను కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపానని వివరించారు. క్రిస్మస్ పండుగను సోదర భావంతో సుఖశాంతులతో జరుపుకోవాలని సూచించారు. కరుణామయుడు శాంతి దూత ఏసుప్రభు సూచించిన సన్మార్గంలో ప్రతి పౌరుడు నడవాలని ఆకాంక్షించారు. సర్వమత ప్రాధాన్యత గురించి శాంతి దూత బోధనలు మనకు మార్గదర్శకం అవుతాయని స్పష్టం చేశారు. ఫ్రెండ్స్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ చిట్యాల అనంతరెడ్డిని కోరారు. వెంటనే స్పందించిన కౌన్సిలర్ చిట్యాల అనంతరెడ్డి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. కాలనీలలో లూజ్ వైర్లను సరిచేయాలని లైన్మెన్ శంకర్ రెడ్డి కి తెలిపారు. ఏవైనా సమస్య ఉంటే నా సెల్ నంబర్ కి 94400 32356 కాల్ చేసి నా దృష్టికి తేవాలని కోరారు. మీ సమస్యను పరిష్కరించడానికి ఎల్లవేళల్లో అందుబాటులో ఉంటానని కాలనీ వాసులకు భరోసా కల్పించారు. జనంలోకి వెళ్లేటప్పుడు మాస్కులు ధరించి భౌతిక దూరం పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని కాలనీ వాసులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఉదయ్ కుమార్, నాగయ్య, టీచర్ పిచ్చయ్య, విట్టల్ రెడ్డి, జీవన్ కుమార్, పోలీస్ గోపాల్, బందయ్య, టీచర్ రాములు, రవి వర్మ , చంద్రమౌళి , కృష్ణ , నాగభూషణం, డిపిఆర్ సతీష్ కుమార్ మున్సిపల్ శానిటేషన్ డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్, బిజెపి మనువాద హిందుత్వ సైద్ధాంతిక ప్రతిపాదికను వ్యతిరేకించండి ,
# సిపిఐ (ఎం ఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోగర్ల శంకర్.

బెల్లంపల్లి డిసెంబరు 25 ప్రజా పాలన ప్రతినిధి: ఆర్ఎస్ఎస్, బిజెపి, మనువాద సిద్ధాంతాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోగర్ల శంకర్ అన్నారు.

ఆదివారం బెల్లంపల్లి పట్టణంలో హిందుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు,

మోడీ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి, ప్రపంచంలోనే అత్యంత దీర్ఘకాలంగా నడుస్తున్న అతిపెద్ద ఫాసిస్ట్ సంస్థ అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్( ఆర్ఎస్ఎస్) భారతదేశాన్ని ఒక హిందూ దేశంగా మార్చడానికి ఒక క్రమబద్ధమైన, పద్ధతిలోదాడి చేసే పనిలో నిమగ్నమై ఉందని అన్నారు. మనుస్మృతి దళితుల పట్ల, మహిళల పట్ల అమానుషంగా స్వేచ్ఛ స్వాతంత్రం లేనివారుగా వ్యవరించిందన్నారు, ముస్లింలకు పౌరసత్వం మరియు మానవ హక్కులను తిరస్కరించిందన్నారు.



కాషాయ నయా ఫాసిజం కింద, మొత్తం సమాజం భయానక వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటోందనీ. విపరీతమైన విభజన విధానాల ద్వారా, ప్రేరేపణల ద్వారా ప్రజల మధ్య పరస్పర ద్వేషపూరిత వాతావరణం ఏర్పడి దళితులు , మైనారిటీలలో అభద్రతా భావానికి దారి తీసిందనీ రాజ్యాధికారం మద్దతుతో, ఆర్ఎస్ఎస్ భారతదేశంలోని అన్ని రాజ్యాంగ, పరిపాలనా సంస్థలను కాషాయీకరణ చేయడంతో పాటు సామాజిక జీవితంలోని ప్రతి అంశానికి సామ్రాజ్యాన్ని విస్తరణ చేయడంలో విజయవంతం అయ్యిందనీ అన్నారు.

మోడీ హయాంలో, హిందుత్వ దాడి మరింత ఊపందుకుందనీ, రెండోసారి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని రద్దు చేయడం, తద్వారా కాశ్మీర్‌ను ఒకవైపు ముక్కలుగా చేసి, మరోవైపు బలవంతంగా భారత యూనియన్‌లో విలీనం చేయడంతో మొదలైన ఫాసిస్ట్ ఎత్తుగడల పరంపరను మోదీ ప్రారంభించారనీ, పేరుకు నామ మాత్రంగా లౌకికవాదాన్ని ఉల్లంఘిస్తూ, బాబ్రీ మసీదు స్థలంలోనే రామమందిర నిర్మాణానికి మోదీ స్వయంగా పునాది వేశారనీ, ఆ తర్వాత సిఏఏ ముస్లింలకు పౌరసత్వ హక్కుల విషయంలో వివక్ష చూపిందనీ, తద్వారా వారిని రెండవ తరగతి పౌరులుగా చేసిందనీ అన్నారు. నూతన విద్యా విధానం 2020 ద్వారా విద్యను కాషాయీకరణ, కార్పొరేటీకరణ చేయడం, రాష్ట్రాలపై హిందీ మరియు సంస్కృతాలను అధికం చేయడం,చరిత్ర , సంస్కృతిని వక్రీకరించడం, వర్గీకరణ చేస్తుదన్నారు. నిస్సందేహంగా, బహుళజాతి, బహుభాషా, బహుళసాంస్కృతిక, బహుళ జాతి, బహుళ-మత భారతదేశాన్ని మెజారిటీ హిందూరాష్ట్రంగా మార్చడమే వారి ఎజెండాగా మారిందని అన్నారు.

డాక్టర్ అంబేద్కర్ విశదీకరించిన రాజ్యాంగబద్ధమైన కుల ఆధారిత రిజర్వేషన్ లక్ష్యం, సామాజిక జీవితంలోని ప్రజా రంగాలలో అగ్రవర్ణాల దాడి నుండి అణగారిన కులాలను రక్షించడం కొరకు ఉద్దేశించినదనీ.సుప్రీంకోర్టు ఇటీవల ఆమోదించిన 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థిక రిజర్వేషన్‌ను చేర్చడం ద్వారా, బ్రాహ్మణీయ అగ్రవర్ణాలు వారు అంటరాని వారిపై, అణగారిన కులాలపై చేసిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడానికి ఉద్దేశించిన కుల ఆధారిత రిజర్వేషన్‌ను మోడీ పాలన అణగదొక్కుతుందనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో కల్వల ప్రకాష్, దూడ లక్ష్మీ, దుర్గం సోనీ, హనుమంతు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మంచిర్యాల టౌన్, డిసెంబర్ 25, ప్రజాపాలన: యేసుక్రీస్తు జన్మ దినోత్సవ సందర్భంగా మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ పీటర్స్ మహా దేవాలయం లో రంగు రంగుల సిరీస్ బల్బులతో

ప్రత్యేకంగా అలంకరించి

యేసు ప్రభు పశువుల పాకలో జన్మించిన ఆ వృత్తాన్ని పశువుల పాక ద్వారా తెలియజేశారు.

క్రైస్తవులు భక్తులు

ప్రత్యేక ప్రార్థనలు జనన గీతాలను, సండే స్కూల్ చిన్నారుల ప్రదర్శించినలు



ప్రత్యేక గీతాలు ఆలపించారు.ఈ సందర్భంగా సెయింట్ పీటర్స్ మహాదేవాలయ ప్రెస్ బీటర్ ఇంచార్జీ ఎం. జాషువా క్రైస్తవ భక్తులను ఉద్దేశించి యేసు క్రీస్తు జన్మను గూర్చిన దైవ సందేశాలను తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్

బి. సంజయ్ కుమార్ పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు, అనంతరం ఒకరికి ఒకరు కేక్ ను తినిపించుకున్నారు . ఈ కార్యక్రమంలో జి ఎస్ ఆర్

ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామకృష్ణాపూర్ మెడికల్ ఇంచార్జ్ డాక్టర్ రాజ రమేష్

కె. దేవానందం చర్చి కమిటీ సభ్యులు బి. ప్రభు దయాల్, దొలకల సంతోష్ కుమార్, చిప్పరి శ్రీనివాస్ బి. కాంత్ రాజ్, కే. వినోద్ ఉమెన్స్ ప్రెసిడెంట్ ఎం. కళావతి జాషువా, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీయోను గాస్పల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు
# క్రిస్మస్ క్యాలెండర్ ను మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి ఆవిష్కరించారు

ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 25ప్రజాపాలన ప్రతినిధి

ప్రేమ, సహనం, క్షమాపణ ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి క్రిస్టియన్ మీడియా కన్వీనర్ చేటరుకూరి రాజు, సీయోను గాస్పల్ చర్చ్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.



ఆదివారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగాపాస్టర్ ఇమ్మానియేల్ పీటర్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జన్మదినమును క్రిస్మస్ పండుగగా జరుపుకుంటున్న నేపథ్యంలో మానవుల పాపాలను కడిగి మానవులను నరకం నుండి తప్పించేందుకు, మానవ రూపంలో భూమి మీదకు వచ్చిన పరిశుద్ధుడు యేసు అని మనుషుల పాపాలను తన రక్తంతో కడిగాడు అన్నారు. ప్రేమ, సహనం, క్షమాపణ లను క్రీస్తు జీవితం మనకు నేర్పిందన్నారు.ఆయన బోధనలు ఆచరణీయం అని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకునే క్రీస్తు జన్మదిన వేడుకను క్రైస్తవులు అందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఏసుక్రీస్తు దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరారు.

అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి కొంత అనారోగ్యంగా ఉన్నారని ప్రతి చర్చిలో ఆయన త్వరగా కోలుకొని ప్రజల్లోకి రావాలని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చెరుకూరి రాజు ఆధ్వర్యంలో జరిపించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోపాస్టర్ ఇమ్మానియేల్ పీటర్, డాక్టర్ రాంబాబు భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# శంకరపట్నం లో ఘనంగా వాజిపేయి జయంతి వేడుకలు



శంకరపట్నం డిసెంబర్ 25 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు చల్లా ఐలయ్య అధ్వర్యంలో ఆదివారము మాజీ ప్రధాని,భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .

ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతు వాజ్‌పేయి మన దేశానికి చేసిన సేవలు కొనియాడుతు అంతర్జాతీయ ఒత్తిల్లు ఎన్ని ఉన్నా, దేశ భద్రత గురించి దేనికి వెరవకుండా అణు పరీక్షలు జరిపి దేశాన్ని సురక్షిత స్థానంలో నిలిపారని, తదనంతరం అంతర్జాతీయ ఆంక్షలని సయితం సమర్థంగా ఎదుర్కొని, దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన మహనీయుడిని ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమములో బీజేపీ మండల ఉపాధ్యక్షులు పెసరి అర్జున్,మంద శ్రీనివాస్ రెడ్డి,అన్నాడి మహేందర్ రెడ్డి,మండల కార్యదర్శి దాసరపు నరేందర్ ,మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు మందాడి జగ్గా రెడ్డి,దళిత మోర్చా అధ్యక్షుడు కనకం సాగర్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు బిజిలి సారయ్య,నాయకులు పల్లె శివారెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కప్పపహాడ్ గ్రామం లో ఘనగా అయ్యప్ప మహా పడి పూజ

ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 25 ప్రజాపాలన ప్రతినిధి

స్థానిక ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కప్పపహాడ్ గ్రామంలో అయ్యప్ప స్వామి భక్తుడు కత్తి స్వామి నిట్టు కుమార్ ఇంటి వద్ద నిర్వహించన అయ్యాప స్వామి పూజా కార్యక్రమం గురుస్వామి ఉడుతలా వినోద్ గౌడ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఇటీ పూజా కార్యక్రమాలో బి ఆ ర్ ఎ స్ ఇ బ్ర హీం ప ట్నం నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్లి హాజరు కావడం జరిగింది. గ్రామ ప్రజలతోపాటు ఎత్తున భక్తులు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అయ్యప్ప స్వామి సన్నిధానం భక్తులు పల్లపు గణేష్, అరుగే శ్రీశైలం, టేకుల శ్రీనివాస్ రెడ్డి,నిట్టు కుమార్,బూడిద అనంతరెడ్డి, ఉడుతల దేవేందర్ గౌడ్,సాయి చారీ, యాదగిరి,వినోద్, లచ్చులు,ఆలయ చేర్మెన్ బూడిద మల్లరెడ్డి, లచ్చులు గౌడ్,నర్సింహా గౌడ్,గ్రామం వివిధ యూత్ సభ్యులు నిట్టు నర్సింహా,నిట్టు బాలరాజు,రమేష్,కిట్టు,నిట్టు మధు,శ్రీధర్ ముదిరాజ్ మరియు పెద్ద ఎత్తున భక్తులు,గ్రామ వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హబ్సిగూడ రెడ్డి సంఘం ఫ్యామిలీస్ గెట్ టు గెదర్ లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

మేడిపల్లి, డిసెంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి)

నగర శివారులోని రాగాల రిసార్ట్ లో హబ్సిగూడ రెడ్డి సంఘం ఫ్యామిలీస్ నిర్వహించిన సామూహిక కలయిక (గెట్ టు గెదర్) కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ రెడ్డి సంఘం అధ్యక్షుడు గాయం శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం మధుసూదన్ రెడ్డి, కోశాధికారి గడ్డం సుధాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, బి. శ్రీధర్ రెడ్డి, ఏం సంజీవరెడ్డి, పురుషోత్తం రెడ్డి, హబ్సిగూడకు చెందిన రెడ్డి కుటుంబాల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, నంది కంటి శివ తదితరులు పాల్గొన్నారు



# శాంతి, కరుణ, సహనం, ప్రేమ ప్రపంచానికి చాటిన ఏసుక్రీస్తు బోధనలు

మధిర డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో దెందుకూరు గ్రామం సర్పంచ్ సొసైటీ అధ్యక్షులు కోటా కృష్ణ విజయశాంతి క్రిస్టమస్ సందర్భంగా శాంతికి కరుణ సహనం ప్రేమ ప్రపంచానికి



చాటి చెప్పిన యేసు క్రీస్తు బోధనలు ప్రజలందరికీ.శత్రువునైనా క్షమించే గొప్ప గుణం,సాటి మనుషుల పట్ల ప్రేమ, కరుణ, సహనం అనే సద్గుణాల ఆచరణ అనివార్యమైనది.క్రీస్తు దీవెనలు ప్రజలందరికీ లభించాలి. గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు-గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి వెంకటకృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో దెందుకూరు గ్రామ ప్రజలకు యేసుక్రీస్తు బోధనలు ప్రజలందరికీ ఏసుప్రభు అందరికీ ఆరోగ్యంతో అభిమానంతో ఆరోగ్యం ఇవ్వాలని శాంతి కరుణ సహనం ప్రేమ ప్రజలకు ఇవ్వాలని వారు తెలిపారు అందరికీ నూతన సంవత్సరానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆరోగ్యం అందరూ ఉండాలని వారు తెలిపారు



## సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

### సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

బోనకల్, డిసెంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి: ఈ నెల 26న భారత కమ్యూనిస్టు పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ ముఖ్య కార్తకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్రం కోసం ఉద్యమించిన పార్టీ, దున్నేవాడికి భూమి నినాదంలో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన పార్టీ, దళిత, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన పార్టీ ఒక్క సిపిఐ పార్టీ అని వారు అన్నారు. ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాడుతుందన్నారు. గ్రామగ్రామాన సిపిఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి వేడుకలు

జన్నారం, డిసెంబర్ 25, ప్రజాపాలన: భారత దేశ మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి వేడుకలను ఆదివారం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలవూలలు వేసి నివాళులు అర్పించారు. దేశ ప్రధానిగా ఉన్నప్పుడు ఆయన చేసిన సేవలను కొనియాడారం. భారతదేశానికి వాజ్ పాయ్ చేసిన సేవలు మరువలేవని అద్భుత నాయకత్వం అందించారని మండల బిజెపి పార్టీ నాయకులు అన్నారు. దేశానికి మౌలిక సౌకర్యాల కల్పన, విద్య, విదేశీ విధానంలో తనదైన ముద్ర వేశారని మండల బిజెపి పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జన్నారం మండల అధ్యక్షుడు గోలిచంద్, బిజెపి మండల అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు రాగుల సూర్యం, వీరాచారి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు రత్నం, రాజమౌళి, ఆకుల శివ, చిట్టి బాబు, గంగాధర్ గంగమల్లు, గోడ తిరుపతి, ముదేళ్ల శంకర్. బురగడ్డ జగన్. తదితరులు పాల్గొన్నారు



## క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

మేడిపల్లి, డిసెంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి)

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రామంతాపూర్ డివిజన్లోని న్యూ లైఫ్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారికంగా క్రిస్మస్ పండుగను జరిపిస్తున్నారన్నారు.

ఉప్పల్ బగాయత్ లో నిర్మించబోయే క్రైస్తవ భవనంనకు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. క్రైస్తవ ఫాస్టర్లకు,సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ పాస్టర్ బొంత శామ్యూల్ సాజన్ కుమార్, ప్రొఫెసర్ జయ కుమార్, మధు, రాజశేఖర్, మోహన్, మురళి, స్టీవెన్, బి ఆర్ ఎస్ నాయకులు గరిక సుధాకర్, నంది కంటి శివ, సూరం శంకర్, క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ గ్రామస్థాయి క్రీడోత్సవాలను విజయవంతం చేయండిలి.

రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలో ఉన్న కొత్తపల్లి గ్రామంలో విద్యార్థి యువజన సంఘాల ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో గ్రామస్థాయి సంక్రాంతి క్రీడోత్సవాలు దీనికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కావలి జగన్, వార్డ్ మెంబర్ కాలే రమేష్, గ్రామ పెద్దలు కృష్ణ వెంకటయ్య రమేష్ కుమార్ నరసింహ జంగయ్య కృష్ణ ఆర్గనైజేషన్ టీం సభ్యులు యాదగిరి పరమేష్ విప్లవ్ కుమార్ రామకృష్ణ శివప్రసాద్ క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అర్,ఎస్,ఎస్, ఫాసిజాని కి వ్యతరేకంగా సదస్సు సిపిఐ ఎంఎల్ రెడ్ స్టాప్ కార్యదర్శి తిరుపతి



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 25 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఫాసిజానికి వ్యతిరేకంగా జాతీయ ప్రచారంలో భాగంగా కేంద్ర కమిటీ పిలుపుమేరకు సిపిఐ ఎమ్మెల్ రెడ్ స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి అధ్యక్షతనలో జిల్లా కేంద్రంలో ఆదివారం సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గోగర్ల తిరుపతి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ యూరప్ లో ఫాసిజం1920 సం లో వచ్చిందని,అదే కాలంలో మన దేశంలో ఆర్ఎస్ఎస్ ఏర్పడిందని,నల్ల చొక్కాలు వంటి అర్ధ సైనిక అరాచక గుండాలకు శిక్షణ ఇచ్చిన ఎడ్యుకేషన్ ఫాసిస్ట్ అకాడమీ 1937లో నాసిక్లో బోన్ సదా సైనిక పాఠశాలను ప్రారంభించరన్నారు. రాజకీయ సాధనంగా బిజేపీ కి జన్మనిచ్చిన ఆర్ఎస్ఎస్ ఆ గస్ట్1947 నుండి అర్ధ శతాబ్దానికి పైగా నాగపూర్ ప్రధాన కార్యాలయంలో ఎగురవేయడంమానేసిందని ఉన్నారు.భారత రాజ్యాంగాన్ని తిరస్కరించడంతోపాటు ఆ సమయంలో ఆర్ఎస్ఎస్ మనుస్మృతిని కూడా ప్రతిపాదించింది, బి అర్ అంబేద్కర్ రూపొందించ బడిన రాజ్యాంగంను1949న నిషేధించాలని ఆర్ఎస్ఎస్ ప్రయత్నించిందన్నారు. డిసెంబర్ 25న ఆర్ఎస్ఎస్ ఫాసిజం సిద్ధాంతిక పునాది అయిన మనస్మృతిని దహనం చేసిన రోజు మనువాద హిందుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న రాజకీయ ప్రచారాన్ని అన్ని అభ్యుదయ ప్రజాస్వామ్య వర్గాలతో కలిసి లౌకిక దేశభక్తి కలిగిన ప్రజలు కార్మిక వర్గం, అణగారిన వారందరినీ కోరుతున్నామన్నారు. ఈ సదస్సలో ఏబిఎం జిల్లా అధ్యక్షులు రాజేష్, నాయకులూ తిరుపతి, బహదూర్ షా, ప్రియాంక, అనీల్, డిబిపి జిల్లా అధ్యక్షుడు దయాకర్,అనిల్, లు పాల్గోన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బెల్లంపల్లి డిసెంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో వివిధ చర్చిలలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదర, సోదరీమణులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.



పట్టణంలోని సిఎస్ఐ చర్చి ,మరియు సోమగూడెం సమీపంలోని కల్వరీ, చర్చీలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు, సి ఎస్ ఐ చర్చిలో స్థానిక క్రైస్తవ సోదర, సోదరీమణులు హాజరుకాగా, కల్వరి చర్చికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీస్తు జన్మదినం పురస్కరించుకొని చర్చికి వచ్చిన భక్తులందరికీ పాస్టర్ ప్రవీణ్ క్రీస్తు సందేశాన్ని వివరించారు. రానున్న రోజుల్లో కరోనా బారి నుంచి ప్రపంచాన్ని క్రీస్తు కాపాడుతారని అన్నారు.

ప్రపంచంలో ఉన్న ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఉంచుతారని సందేశం ఇచ్చారు. క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగ బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య దంపతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా, బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతా, కుటుంబ సభ్యులు హాజరైనారు, కల్వరి చర్చి నిర్వాహకులు ముత్తినేని రవి, పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాలిలో మేడలు గా మన ఊరు మన బడి . .... ఎంపీడీఓ, జెఈ, ఏఈలపై చర్యలకు సిపిఎం డిమాండ్.

బెల్లంపల్లి డిసెంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా

కాసిపేట మండల కేంద్రంలో ఉన్న అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన “మన ఊరు మన బడి”కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న, గదులు, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు నిధులు మంజూరు చేసిందని, కానీ కాంట్రాక్టర్ లాభం కోసం అధికారుల నిర్లక్ష్యం వల్ల నాసిరకమైన పనులు నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారనీ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి రాజేశ్వరీలు అన్నారు.




ఆదివారం పనులు జరుగుతున్న ప్రదేశాన్ని వారు పరిశీలించి అనంతరం మాట్లాడారూ,

ఇప్పటివరకు జరిగిన పనులు పూర్తిగా నాసిరకంగా,నాణ్యత లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, కనీసం నాలుగు ఫీట్ల లోతు నుంచి ఫిల్లర్లు వేయాల్సి ఉండగా, కేవలం ఫీట్నర లోతుతోనే పిల్లర్లు వేశారనీ, నాణ్యమైన ఇసుక కాకుండా, స్థానిక వాగులో దొరికే గల్ల ఇసుక,ఎర్రటి రంగుతో ఉన్న ఇసుకతో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందనీ, ఇంత జరుగుతున్న ప్రభుత్వ అధికారులైన ఎంపీడీవోలు, జెఈ, ఏఈ,లు పనులను పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ,ఇదే అలుసుగా భావించిన కాంట్రాక్టర్ నాసిరకమైన పనులు చేపడుతూ ప్రజాధనాన్ని కాజేయడం జరుగుతుందనీ అన్నారు. ఇప్పటికైనా జరుగుతున్న పనులపై జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకొని జరిగిన పనులను పరిశీలన చేసి నాసిరకంగ జరిగిన పనులను రద్దుచేసి నిబంధనలకు అనుగుణంగా పనులు జరిపించాలని, బాధ్యులైన కాంట్రాక్టర్ పై, నిర్లక్ష్యంగా ఉన్న ఎంపీడీవో, ఏఈ, జేఈల, పై చర్యలు తీసుకొని, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని జిల్లా ఉన్నతాధికారులను వారు కోరారు.

## క్రీస్తు బోధనలు ఆచారణీయం

ప్రజలందరికీ యేసుక్రీస్తు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలను ప్రసాదించాలిలిజడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మధిర డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో ఆదివారం నాడు క్రిస్మస్ సందర్భంగా బయ్యారం చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కుటుంబ సభ్యులులి



క్రిస్మస్ అంటే యేసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయం అని, విశ్వ వ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ, సహనం, కరుణ పూర్వక అనుబంధాలను మేల్కొల్పుతూ యేసు బోధనలను ఆదరించే సందర్భం అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు పేర్కొన్నారు క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని శనివారం నాడు రాత్రి 12:00 గంటల సమయంలో మధిర మండలం బయ్యారం గ్రామంలో ప్రసిద్ధి గాంచిన చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన కుటుంబ సభ్యులతో కలసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మం, విశ్వాసపూరితమైన గమనానికి యేసుక్రీస్తు జీవనం మనందరికీ ప్రేరణనిస్తుందని చెప్పారు క్రైస్తవ సోదర, సోదరీమణులు అంతా ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని కోరారు ప్రజలందరికీ యేసుక్రీస్తు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్దించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు

## అటల్ బిహారీ జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి బిజెపి బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజీ.

బెల్లంపల్లి డిసెంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి: భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని బెల్లంపల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు అన్నారు.



ఆదివారం వాజ్ పాయ్ 92వ జన్మదిన వేడుకలు బెల్లంపల్లి లో బిజెపి నియోజకవర్గ ఇంఛార్జి కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో స్థానిక రాంజీ గోండు ఆవసంలో ఘనంగా నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు , పండ్లు పంపిణీ చేసి, ఘనంగా నిర్వహించారు.

ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి ఈ దేశానికి ప్రధానిగా ఎన్నో సేవలు అందించారని, రాజనీతి, నైతిక విలువలు కలిగిన నాయకుడని తెలిపారు. ఆయన నిరాడంబర జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, దేశంలో హిందూ రాజ్య స్థాపన కోసం, జాతీయ వాద సిద్ధాంతం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడారని కొనియాడారు.

ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో అణు పరీక్షలు నిర్వహించి దేశ భద్రత కోసం కృషి చేశారని అన్నారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాజులాల్ , ఎస్టీ మోర్చ మాజీ అధ్యక్షులు అజ్మీరా శ్రీనివాస్, దూది ప్రకాష్, శ్రావణ్, నాగరాజ్, రాంజీ గోండు ఆవాసం నిర్వాహకులు కాసర్ల తిరుపతి, విజయలక్ష్మి, లక్ష్మి నారాయణ, నర్సింగ్, నవీన్, రాయమల్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ,శాంతి, సంతోషానికి చిహ్నం క్రిస్మస్-మల్లు భట్టి విక్రమార్క మధిర రూరల్ డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో ఆదివారం నాడు

బయ్యారంం గ్రామంలో సీఎల్పీ బట్టివిక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిక్రీస్తు చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలి క్రిస్మస్ పర్వదినం సందర్భంగా శాసనసభ్యులు, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్కలి సతీమణి లిమల్లు నందిని విక్రమార్కలి మండలం బయ్యారం గ్రామంలో ఆర్ సి ఎం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని ఆశీర్వాదాలు పొందారు .ఈ సందర్భంగా మాట్లాడుతూప్రేమ, శాంతి, అహింసా మార్గంలో మానవాళి యావత్తూ నడుచుకోవాలని, క్రీస్తు చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని సాటిమనిషి కోసం ఏసుక్రీస్తు అనుసరించిన త్యాగనిరతి, శత్రువునైనా ప్రేమించాలన్న ఆదర్శాలు ప్రజలందరికీ అనుసరణీయమని లిమల్లు భట్టి విక్రమార్కలి పేర్కొన్నారూ. సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన మహిమాన్వితమైన రోజున అందరి హృదయాల్లో శాంతి, ఆనందాలు నిండాలని కోరుకున్నారు. లిక్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి లివేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసురంశెట్టి కిషోర్లి మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లిరంగా హనుమంతరావులి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మున్సిపాలిటీ కౌన్సిలర్ లికోన ధని కుమార్లి సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు లిషేక్ జహంగీర్,కోటా నాగరాజు, బోల్లెద్దు రాజేంద్ర,ఆదిములం శ్రీనివాసరావు,మైలవరపు చక్రి, యాదాల బెనర్జీ,,ప్రదీప్లి మొదలవారు పాల్గొన్నారు



ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 26, డిసెంబరు 2022

# విదేశీ మారక నిల్వల కోసం వెంపర్లాట

విదేశీ మారక నిల్వలు దేశంలో తరిగిపోతున్నాయని, అవి ఇటీవల రెండేళ్ళ కనిష్ట స్థాయికి చేరాయని పలు నివేదికలు వెల్లడించాయి. దేశంలో విదేశీ మారక నిల్వలు 5,24,520 మిలియన్ డాలర్ల స్థాయికి చేరాయి. డాలర్‌తో రూపాయి విలువ సంవత్సర కాలంలోనే 12 శాతం క్షీణించి అత్యధిక కనిష్ట స్థాయికి చేరి రూపాయి విలువ 83గా నమోదవుతున్నది. ఈ తరుణంలో, పతనమౌతున్న రూపాయి విలువను పరిరక్షించడానికి రిజర్వ్ బ్యాంక్ డాలర్లను విక్రయించడం వంటి చర్యలు కూడా విదేశీ మారక నిల్వల క్షీణతకు కారణం అనేది ఒక ప్రధాన విశ్లేషణ. ఫలితంగా రిజర్వ్ బ్యాంక్ వద్ద ఫారెక్స్ నిల్వలలో భారీ తగ్గుదల చోటుచేసుకుంది.

విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా విదేశీ మారక నిల్వల పెంపుదలకు ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ అనేక చర్యలను ప్రకటించవలసి వచ్చింది. గవర్నమెంట్ బాండ్లు, కార్పొరేట్ బాండ్లలో పెట్టుబడులకు సంబంధించిన విధి విధానాలను సరళతరం చేయడంతో పాటు ఎన్ఆర్ఐల నుంచి డిపాజిట్లను ఆకర్షించేందుకు బ్యాంకులకు సంబంధించి అనేక నియమాలను కూడా సులభతరం చేసింది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు విదేశీ కరెన్సీ రూపంలో వున్న ఆస్తులు. వీటిని దేశీయ కేంద్ర బ్యాంకు నిర్వహిస్తుంది. ఇవి విదేశీ కరెన్సీ బాండ్లు, ట్రెజరీ బిల్లులు, ఇతర గవర్నమెంట్ సెక్యూరిటీలు, బంగారం నిల్వల రూపంలో ఉంటాయి. ఎక్కువ విదేశీ మారక నిల్వలు అమెరికన్ డాలర్ రూపంలో నిల్వలుగా ఉండటం గమనార్హం. అయితే ఇవి బ్రిటీష్ 'పౌండ్', యూరోపియన్ 'యూరో', చైనీస్ 'యువాన్', జపనీస్ 'యెన్' రూపాలలో కూడా ఉంటాయి. విదేశీ మారక నిల్వలు కేవలం దిగుమతుల చెల్లింపుల పరిధికే పరిమితం కాకుండా దేశ ద్రవ్య పరపతి విధాన ప్రక్రియపై కూడా క్రియాశీలక ప్రభావితం చూపుతున్నాయి. అంతర్జాతీయ వ్యాపారాన్ని సంతులనం చేయడానికి, దేశీయ కరెన్సీ మారకం విలువను స్థిరంగా ఉంచేందుకు, స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు ఆర్థిక వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పాదుకొల్పటంలో కూడా ఇవి నిర్ణయాత్మకమైన పాత్రను పోషిస్తున్నాయి.ఒక దేశం ఎగుమతుల ద్వారా సముపార్జించే ఆదాయం దిగుమతుల కన్నా ఎక్కువ మేరకు ఉన్నపుడు విదేశీ మారకపు ద్రవ్య నిల్వలలో వృద్ధి నమోదవుతుంది. కరెంట్ ఖాతా మిగులు వలన కూడా దేశంలో విదేశీ మారక నిల్వల పెరుగుదలకు ఆస్కారం ఏర్పడుతుంది. ఈ దిశగా గత కొన్ని సంవత్సరాలుగా క్రమంగా కూడపెట్టిన విదేశీ మారకపు ద్రవ్య నిల్వలలో చైనా, జపాన్, స్విట్జర్లాండ్ ప్రపంచంలోనే అత్యధిక విదేశీ కరెన్సీ నిల్వలు ఉన్న దేశాలుగా ఆవిర్భవించటం గమనార్హం.ఫారెక్స్ నిల్వలు 2022 మార్చి 31, నాటికి 607.31 బిలియన్ల స్థాయికి చేరినప్పటికీ, దీనికి భిన్నంగా సరుకుల వర్తకపు లోటు 1.2 ట్రిలియన్ డాలర్లకు చేరింది. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు, ఇతర దేశాలలో ఉన్న భారతీయులు దేశానికి పంపుతున్న నగదు నిల్వలు, పర్యాటకం వంటి పరిశ్రమలు, ఆదాయం ఆర్థిక వ్యవస్థకు జమ అవుతుండగా, రుణాలపై వడ్డీ, రాయల్టీలు, డివిడెండ్ చెల్లింపులు, లైసెన్స్ ఫీజులు, విదేశీ ప్రయాణాలు, ఇతర ఆర్థిక సేవలకు చెల్లింపుల స్థాయిలో కూడా గణనీయమైన వృద్ధి నమోదయింది.ఈ సంవత్సరం ఏప్రిల్ 2వ తేదీన 606.475 బిలియన్ డాలర్లుగా ఉన్న ఫారెక్స్ నిల్వలు సెప్టెంబర్ 23 నాటికి 537.5 బిలియన్ డాలర్ల స్థాయికి తగ్గిపోయాయి. ఇటీవల ఒక దశలో భారతదేశ విదేశీ మారక నిల్వలు 23 నెలల కనిష్ట స్థాయికి పడిపోయాయి. ఫారెక్స్ నిల్వలలో మెజారిటీ వాటా కలిగిన విదేశీ కరెన్సీల విలువ 652.7 కోట్ల డాలర్లు తగ్గి 49,211 కోట్ల డాలర్లకు పడిపోయింది. బంగారం నిల్వలు కూడా 133 కోట్ల మేర తగ్గి 3,830 కోట్ల డాలర్లుకు పరిమితమైనాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) వద్ద దేశ ప్రత్యక్ష డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్) విలువ 5 కోట్ల డాలర్ల మేర తగ్గి 1778 కోట్ల డాలర్ల స్థాయికి దిగజారింది. ఐఎంఎఫ్ వద్ద దేశ నిల్వల స్థాయి 2.4 కోట్ల డాలర్లు క్షీణించింది.అంతర్జాతీయ కరెన్సీల స్థాయితో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ మాసాంతానికి అమెరికన్ డాలర్ 14.5 శాతం మేరకు బలపడి వృద్ధి చెందగా ఇదే సమయంలో భారతదేశ రూపాయి 7.4 శాతం క్షీణించింది. అక్టోబరు మాసంలో మొత్తం ఫారిన్ రిజర్వ్‌లలో సింహభాగంగా ఉన్న ఫారిన్ కరెన్సీ ఎసెట్స్ (ఎఫ్‌సిఎ) 3.59 బిలియన్ డాలర్లు తగ్గి 465.08 బిలియన్లుగా ఉన్నాయి. రూపాయి విలువ 83 స్థాయికి పడిపోయిన నేపథ్యంలో కరెన్సీ క్షీణతను కాపాడడానికి రిజర్వ్ బ్యాంకు 100 బిలియన్ల విదేశీ నిల్వలను వినియోగించింది. పరిస్థితిని అంచనా వేసి విదేశీ ద్రవ్య మార్కెట్‌లో కల్పించుకోవలసి వస్తుందన్న ఆర్‌బిఐ అంచనా పొంచి ఉన్న ప్రమాదానికి సంకేతం. ఆర్థిక రంగంలో అనేక విపత్తులకు విదేశీ మారక ద్రవ్య నిల్వల లోటు ప్రభావం కారణమౌతోంది. సహజ వనరులు, బంగారం వంటి నిల్వలు ఉన్నప్పటికీ విదేశీ మారక ద్రవ్యానికి ఉన్న లిక్విడిటీ వీటికి ఉండదు. త్వరితగతిన అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలు నిర్వహించే పరిస్థితులలో స్తబ్దత ఏర్పడి దేశీయ కరెన్సీ పట్ల విశ్వవిపణిలో విశ్వాసం సన్నగిల్లే పరిస్థితులు ఏర్పడతాయి.ఉత్పత్తి, వాటి వినియోగం ప్రాతిపదికగా అనుసంధానమైన ఆర్థికాభివృద్ధికి భిన్నంగా, లాభాపేక్షే ధ్యేయంగా ఉన్న ద్రవ్య పెట్టుబడి, స్పెక్యులేటివ్ కరెన్సీ మార్కెట్లతో ముడిపడి ఆర్థిక వ్యవస్థ మూలాలను నిర్మించాలనుకోవటం భ్రాంతి మాత్రమే. ఆర్థిక మూలాల పటిష్టతకు స్వీయ నియంత్రణ మార్గాలను అన్వేషించకుండా, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి నిర్దేశిత విధానాల ప్రాతిపదికన విదేశీ మారక ద్రవ్య నిల్వల సంక్షోభం నుండి బయట పడాలనుకునే విధానాలకు స్వస్తి పలకటం తక్షణ కర్తవ్యం.

# పెరుగుతున్న అప్పులు.... దిగజారుతున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితి




రాష్ట్రాల అప్పుల సేకరణపై ఆంక్షలు పెట్టటం, రుణ సామర్థ్య పరిమితిలో కోతలు పెట్టటంతో... రాష్ట్రాలు తమ పరిధిలో రుణాలు సమకూర్చుకునేందుకు కూడా పరిమితులు ఏర్పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మాత్రం విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 8 ఏళ్ల కాలంలో దేశ అప్పు రెట్టింపై నేడు 138 లక్షల కోట్లకు ఎగబాకి దేశ స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి)లో 84 శాతానికి చేరింది. రాష్ట్రాల అప్పులపై మాత్రం గగ్గోలు పెడుతున్నది. రాష్ట్రాలు సేకరించుకునే ఆఫ్ బడ్జెట్ రుణాలను రాష్ట్రాల రుణ సామర్థ్య పరిమితిలో మాత్రమే కల్పిస్తామని బెదిరిస్తున్నది. రాష్ట్రాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కూడా కోత విధించాలని నానా యాగీ చేస్తున్నది.ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకి దిగజారుతున్నది. ఉద్యోగులకు, పెన్షన్‌దారులకు సకాలంలో జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలోకి నెట్టబడుతున్నది. అభివృద్ధి కార్యక్రమాలు, కొత్త ప్రాజెక్టులు చేపట్టటం ప్రభుత్వ ప్రకటనలకే పరిమితమయ్యాయి. కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక వాయిదా వేసుకొస్తున్నది. రెండోవైపు ఈ సమస్యను అధిగమించటానికి అప్పుల ద్వారా, ప్రజలపై పన్ను వడ్డింపుల ద్వారా ఆదాయం పెంచుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక మార్గాలను వెతుకుతున్నది. ఇప్పటికే సేకరించిన అప్పులు పెరిగిపోయాయని, రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మార్చేసిందనే విమర్శలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. నాలుగు రోజుల క్రితం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి తెలిపిన వివరాల ప్రకారం 2022 మార్చి నాటికి ఆంధ్రప్రదేశ్‌కు 3.98 లక్షల కోట్ల అప్పు ఉంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జిఎస్‌డిపి)లో ఈ అప్పు 37.8 శాతంగా ఉందని కూడా తెలిపింది. ఇదిగాక వివిధ రాష్ట్ర కార్పొరేషన్‌ల ద్వారా బడ్జెట్‌తో సంబంధం లేని అప్పు (ఆఫ్ బడ్జెట్ అప్పు) లక్షా 71 వేల కోట్లతో పాటు నాన్ గ్యారంటీ అప్పు మరో 87 వేల కోట్లు ఉందని అంచనా.ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల కాలానికే కేంద్రం ఇచ్చిన రుణ పరిమితి దాటిపోయింది. విద్యుత్ సంస్కరణల అమలు రూపేణా ఇచ్చిన అదనపు రుణాలు కూడా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంది. ఇక అప్పు తీసుకునే పరిస్థితి లేదు. ఈ పరిస్థితుల్లో ఓవర్ డ్రాఫ్ట్‌లు, స్పెషల్ డ్రాయల్ లిమిట్ మీద ఆధారపడుతున్నది. ఇవి తాత్కాలిక సర్దుబాటు నిధులు మాత్రమే. ఇవి వెనువెంటనే తిరిగి చెల్లించాల్సినవి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా తప్పనిసరిగా ఉద్యోగుల జీతభత్యాలు, విశ్రాంతి ఉద్యోగుల పెన్షన్‌లు, వడ్డీలు, కొన్ని పథకాలకు చెల్లించాల్సిన వాటిని సకాలంలో చెల్లించలేకపోతున్నది. గత కొంతకాలంగా కొనసాగుతున్న ఆర్థిక సంక్షోభం, కోవిడ్ -19 సృష్టించిన ఆర్థిక స్తంభన పరిమితమైన రాష్ట్రాల ఆదాయాలను దెబ్బతీశాయి. కేంద్ర బిజెపి సర్కారు అనుసరిస్తున్న పన్ను ఆదాయాల అసమాన పంపిణీ, పన్నుల ద్వారా సమకూరే ఆదాయంలో 61 శాతం కేంద్రమే ఉంచుకోవడం, సెస్, సర్ ఛార్జీ, ఇతర ఆదాయాలలో రాష్ట్రాలకు వాటా ఇవ్వకపోవడం, కార్పొరేట్ పన్ను భారీగా తగ్గించడం, సంపద పన్ను ఎత్తివేయడం, కస్టమ్స్ సుంకాల తగ్గింపు తదితర విధానాల వల్ల రాష్ట్రాలు భారీగా ఆదాయం కోల్పోతున్నాయి. రాష్ట్రాల అప్పుల సేకరణపై ఆంక్షలు పెట్టటం, రుణ సామర్థ్య పరిమితిలో కోతలు పెట్టటంతో...రాష్ట్రాలు తమ పరిధిలో రుణాలు సమకూర్చుకునేందుకు కూడా పరిమితులు ఏర్పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మాత్రం విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 8 ఏళ్ల కాలంలో దేశ అప్పు రెట్టింపై నేడు 138 లక్షల కోట్లకు ఎగబాకి దేశ స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి)లో 84 శాతానికి చేరింది. రాష్ట్రాల అప్పులపై మాత్రం గగ్గోలు పెడుతున్నది. రాష్ట్రాలు సేకరించుకునే ఆఫ్ బడ్జెట్ రుణాలను రాష్ట్రాల రుణ సామర్థ్య పరిమితిలో మాత్రమే కల్పిస్తామని బెదిరిస్తున్నది. రాష్ట్రాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కూడా కోత విధించాలని నానా యాగీ చేస్తున్నది.కేంద్ర ప్రాయోజిత పథకాల్లో రాష్ట్రాల వాటా పెంచి రాష్ట్రాలపై భారం కూడా మోపుతున్నది. కోవిడ్ వ్యయాన్ని కూడా రాష్ట్రాలపైకి నెట్టింది. ఇప్పుడు ఏకంగా రాష్ట్రాల జిఎస్‌టి ఆదాయంలో ఏర్పడుతున్న లోటును భర్తీ చేయటానికి ఇస్తున్న పరిహారాన్ని సైతం కేంద్రం నిలిపేసింది. వీటివల్ల అన్ని రాష్ట్రాలతో పాటు ఆంధ్ర రాష్ట్రం తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నది. కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనపర్చే చర్యలకు, సమాఖ్య వ్యవస్థను దెబ్బతీస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశంలో కేరళ, తమిళనాడు ఇతర అనేక రాష్ట్రాలు తీవ్రంగా పోరాడుతున్నాయి. కాని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం అప్పుల కోసం కేంద్ర ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నది. ఆంధ్ర రాష్ట్ర రెవిన్యూ లోటుకు చట్టప్రకారం చెల్లించాల్సిన నిధులకు కేంద్రం కోత పెడుతున్నా, జిఎస్‌టి ఆదాయ లోటు భర్తీ చేయకుండా రాష్ట్రానికి నష్టం చేస్తున్నా, ఈ ఏడాది రాష్ట్ర నికర రుణ సామర్థ్యంలో రూ.3600 కోట్లు కోత పెట్టినా ప్రభు భక్తితో వ్యవహరిస్తున్నది. కార్పొరేట్ పన్నులో కోత పెట్టినా కూడా స్పందించలేదు. చివరికి విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ నిధుల్లో సగానికి సగం కోత పెడుతున్నా, పునరావాస నష్ట పరిహారం ఇవ్వనంటున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి తగిన విధంగా వ్యవహరించటంలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఈ లొంగుబాటు విధానం వల్ల ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతున్నది. రాష్ట్రాల ఆర్థిక వనరులపై కేంద్ర బిజెపి సాగిస్తున్న ఈ దాడికి వ్యతిరేకంగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పోరాడకుండా అప్పుల కోసం రాష్ట్ర హక్కులకు, ఆర్థిక వ్యవస్థకు, ప్రజల ప్రయోజనాలకు, సంక్షేమానికి హాని చేసే చర్యలకు పాల్పడుతున్నది. కోవిడ్‌ను అడ్డంపెట్టుకొని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల స్థూల ఉత్పత్తిలో అదనంగా 2 శాతం అప్పులు బహిరంగ మార్కెట్ నుండి తెచ్చుకోవటానికి రాష్ట్రాలకు అనుమతిస్తూ కొన్ని షరతులను విధించింది. ఒకే దేశం - ఒకే కార్డు, సులభతర వ్యాపారం, పట్టణ, విద్యుత్ రంగాల్లో పన్ను సంస్కరణలతో పాటు ప్రైవేటీకరణ విధానాలు అమలు చేయాలనే ఈ నాలుగు షరతులు అదనపు అప్పులు పొందే రాష్ట్రాలు అమలు చేయాలని నిబంధనలు విధించింది. ఈ ప్రమాదకర షరతులను అనేక రాష్ట్ర ప్రభుత్వాలు విమర్శించటమే కాక ఈ అప్పులను తిరస్కరించాయి. కొన్ని బిజెపి రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఈ షరతులను నిరశించాయి. కాని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అప్పులకు తలూపి షరతులన్నింటిని ఆమోదించింది. కొన్ని షరతుల అమలుకు కూడా పూనుకుంది. కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ యజమానులకు అనుకూలంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌ల అమలుకు రాష్ట్రంలో అన్ని చర్యలు చేపట్టింది. పట్టణ రంగంలో ఆస్తి పన్ను మదింపులో అద్దె విలువ పద్ధతిని మార్చేసి ఆస్తి విలువ పద్ధతిని తీసుకొచ్చి భారీగా ఆస్తి పన్ను పెంచేసింది. నీటి కుళాయిలకు నీటి మీటర్ల బిగింపు, పౌర సేవలన్నింటికి యూజర్ చార్జీల వసూలు, ప్రైవేటీకరణ చర్యలు చేపట్టటం వంటి చర్యలకు కూడా పాల్పడుతున్నది.విద్యుత్ రంగంలో ఉచిత విద్యుత్ పథకాన్ని నీరుగార్చటం, వ్యవసాయ రంగ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు బిగించటం, దళిత, గిరిజనుల ఉచిత విద్యుత్ పథకానికి కోతలు పెట్టటం, సామాన్యుల విద్యుత్ వినియోగానికి ఇస్తున్న క్రాస్ సబ్సిడీకి నగదు బదిలీ పథకం ప్రవేశపెట్టటం, విద్యుత్ పంపిణీని ప్రైవేటీకరించటం వంటి చర్యలు చేపట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఆదాయాన్ని పెంచుకోవటంలో భాగంగా విద్యుత్ ట్రూ అప్ చార్జీలను ప్రజల నుండి వసూలు చేయడం, విద్యుత్ చార్జీలు పెంచటం చేస్తున్నది. కృష్ణపట్నం థర్మల్ పవర్ ప్లాంట్‌ను కూడా అదానీ పరం చేశారు. గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న 10.4 శాతం వాటాను కూడా రూ.645 కోట్లకు అదానీకి అమ్మేసింది. మద్యం అమ్మకాలు పెంచటం ద్వారా భారీగా ఆదాయం పొందే చర్యలకు పొడిగట్టింది. గత ఎన్నికల్లో ఇచ్చిన దశల వారీ సంపూర్ణ మద్య నిషేధ వాగ్దానానికి తిలోదకాలిచ్చి దశలవారీ విస్తరణ కార్యక్రమం చేపట్టింది. బార్లు పెంచేసింది. గడిచిన 9 నెలల కాలంలోనే రూ.20 వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం ఆర్జించింది. ఈ ఏడాది చివరికి రూ.28,440 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసింది. ఇది చాలదన్నట్లు ఈ పెరుగుతున్న ఆదాయాన్ని చూపి ప్రభుత్వం ఈ శాఖ ద్వారా బ్యాంక్‌ల నుండి ఈ ఏడాది రూ.8300 కోట్ల అప్పు సేకరించింది. విచ్చలవిడిగా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కూడా ఏర్పాటు చేశారు. వీటి ద్వారా పెద్దఎత్తున ప్రభుత్వ భూములను, ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతుల భూములను సేకరించి రియల్ ఎస్టేట్ సంస్థలకు అమ్మడం, తద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర ఖజానాకు తరలించుకు పోవటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అంతేగాక వీటి ద్వారా భూ మార్పిడి చార్జీలు, ఇంపాక్ట్ ఫీజుల ఆదాయాలు పెంచుకోవటానికి చూస్తున్నది. ఈ చర్యల ద్వారా రాష్ట్రంలో వ్యవసాయ భూమి పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్‌కు మారిపోయే ప్రమాదం ఏర్పడింది. స్టాంప్ డ్యూటీ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవటానికి ప్రతి ఏడాది భూముల మార్కెట్ విలువను పెంచేస్తున్నది. ప్రభుత్వ స్థలాలను, ప్రభుత్వ కార్యాలయాలను బ్యాంకుల్లో తనఖా పెట్టి అప్పులు కూడా సేకరిస్తున్నది.రాష్ట్రంలో చేపడుతున్న రామయపట్నం, భావనపాడు, బందర్ పోర్టుల నిర్మాణ బాధ్యతల నుండి ప్రభుత్వం వైదొలిగి (అప్పుల కోసం) ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేయటానికి సిద్ధమైంది. అందుకే ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఐఐఎఫ్‌సిఎల్) సంస్థ నుండి అప్పులు తీసుకోవటానికి కూడా ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ ప్రైవేట్ రంగంలో లేదా ప్రభుత్వ - ప్రైవేట్ రంగ భాగస్వామ్యం (పిపిపి) కింద చేపట్టే ప్రాజెక్టులకు అప్పులు ఇస్తుంది. అందువల్ల ఈ మూడు పోర్టులు త్వరలో ప్రైవేట్ సంస్థల పరం కానున్నాయి. ఈ చర్యల ద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర ఖజానాకు జమేసుకుంటుంది.ఇప్పుడు అప్పుల ద్వారా ఆదాయం సేకరించుకునే మార్గాలు కూడా తగ్గిపోవడంతో ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవడంపై కేంద్రీకరించింది. నవరత్నాల పథకాల లబ్ధిదారులను తగ్గించటానికి వివిధ రకాల షరతులు పెడుతున్నది. ప్రజా పంపిణీ వ్యవస్థను బియ్యానికే పరిమితం చేసింది. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల తొలగింపుకు పూనుకుంటున్నది. ఉద్యోగులకు నూతన పెన్షన్ స్కీము రద్దు చేసి పాత పెన్షన్ స్కీమును పునరుద్ధరించకపోవడం, ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్ళకు పొడిగించటం, కొత్త ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకపోవటం వంటి చర్యలన్నీ ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవటంలో భాగంగా ప్రభుత్వం చేస్తున్నది. పట్టణ, గ్రామ స్థానిక సంస్థల యొక్క స్థానిక పన్నుల ద్వారా సమకూరే ఆదాయాలను కూడా సిఎఫ్ఎంఎస్ సంస్థ ఖాతాకి తరలించి రాష్ట్ర అవసరాలకు వినియోగించుకుంటూ స్థానిక సంస్థల అభివృద్ధిని దెబ్బతీస్తున్నది. 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే స్థానిక సంస్థలకు బదిలీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవటం లేదా విద్యుత్ బిల్లుల పేర జమేసుకోవటం వంటి చర్యలకు పాల్పడుతున్నది. స్థానిక సంస్థలకు రాష్ట్ర బడ్జెట్ నుండి నిధులు ఇవ్వాల్సి వస్తుందని రాష్ట్ర ఆర్థిక సంఘం ఊసెత్తటం లేదు. బడ్జెట్‌లో వివిధ ప్రాజెక్టులకు కేటాయించిన పెట్టుబడి వ్యయం నిధుల్లో కూడా భారీ కోత పెడుతున్నది. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.47996 కోట్లు పెట్టుబడి వ్యయంగా చూపించారు. ఇందులో కనీసం 30 శాతం కూడా నేటికీ ఖర్చు చేయలేదు. దీంతో అభివృద్ధి చర్యలన్నీ కాగితాలకే పరిమితం అయ్యాయి. మొత్తంగా చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

# ప్రతి మనిషి ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి
# వికారాబాద్ ఆధ్యాత్మి సేవా మండలి సభ్యులు

వికారాబాద్ బ్యూరో 25 డిసెంబర్ ప్రజా పాలన : సమాజ శ్రేయస్సుకు నిర్వహించే దైవకార్యాన్ని ప్రజలందరూ అనుసరించాలని వికారాబాద్ ఆధ్యాత్మిక సేవ మండల సభ్యులు కోరారు. కుల మతాలకు నిర్వహించే సామాజిక చైతన్య కార్యక్రమంలో భాగంగా అతిరుద్ర మహాయజ్ఞ సప్తాహం ఇతోదికంగా తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని చిగుళ్లపల్లి మైదానంలో అతిరుద్ర మహా యజ్ఞసప్తాహం ఐదవ రోజు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నది. కాకినాడ పీఠాధిపతి పూజ్య శ్రీ పరిపూర్ణానంద స్వామి ప్రసంగం అద్వితీయం అనిర్వచనీయం. మనిషి పుట్టుకకు ప్రపంచ నడవడికకు గల సారూప్యత గురించి ఉదాహరణలతో సైతం వివరించడం విశేషం. ఎప్పుడో ఒకప్పుడు నిర్వహించే అతి రుద్ర మహాయజ్ఞ సప్తాహం సామాన్య విషయం కాదని కొనియాడారు. యజ్ఞ యాగాదులలో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ పాల్గొని అనుభూతి చెందడంతో మానవ జన్మ పరిపక్వత చెందుతుందని స్పష్టం చేశారు. నేడు మనిషి యాంత్రిక గమనంలో నడుస్తున్న ఒక యంత్రంలా పనిచేస్తున్నాడు. తన కుటుంబ సభ్యుల గురించి, తన పరిసరాల సామాజిక పరిస్థితులను గమనించే పరిస్థితుల్లో మనుషులు లేరు. ప్రతి యజ్ఞం ఒక విశిష్టతను సంతరించుకుంటుంది. అతిరుద్ర మహా యజ్ఞ సప్తాహం కార్యక్రమాన్ని చూసి తరించడానికి భక్త సందోహం సముద్రం లా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవా మండలి సభ్యులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ తాండూరి రాజు మ్యాడం వెంకటేష్ కోట కృష్ణ గిరిధర్ రెడ్డి యాస్కి సునీల్ వేద పండితులు ఆధ్యాత్మిక సేవా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని వాజ్పేయి 98వ జయంతి వేడుకలు

మధిర డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి కోమట్ల గూడెం గ్రామం గ్రామంలో మాజీ ప్రధాని వాజ్పేయి 98వ పుట్టినరోజు సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవం ముఖ్య అతిథి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మాజీ వాజ్పేయి 98 ఓ పుట్టినరోజు సందర్భంగా కాబట్టి టోర్నమెంట్ ప్రారంభించుకోవడం శుభదినం గా వాజ్పేయి జయంతి వేడుకల్లో భాగంగా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ యేసు క్రీస్తు మార్గంలో అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతమ్మ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు చింతకాని బిజెపి మండల అధ్యక్షులు వీర ప్రసాద్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పంది కృష్ణయ్య మరియు మండల కార్యదర్శి ఆవులురి శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగినది



## డే స్ప్రింగ్ అనాథ ఆశ్రమంలో ప్లేట్లు, గ్లాసులు పంపిణ చేసిన వినోదకుమార్.

చేవెళ్ల డిసెంబర్25,(ప్రజాపాలన):- క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని డే స్ప్రింగ్ హౌస్ అనాథాశ్రమంలో ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసిన వినోద్ కుమార్.

చేవెళ్ల మండల. కేంద్రంలోని అంతారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు బేగరి వినోద్‌కుమార్ శంకర్పల్లి లోని డే స్ప్రింగ్ హౌస్ అనాథాశ్రమంలో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. అనంతరం వారు చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ వైద్యుడు బేగరి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. డే స్ప్రింగ్ హౌస్ అనాథాశ్రమంలో గత ఆరు సంవత్సరాలుగా చిన్నారులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, మున్ముందు మరిన్ని సేవలు అందించి, అనాథాశ్రమానికి చేయూతనందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు పాస్టర్ మల్లేశం, పురుషోత్తం, అనాథ చిన్నారులు పాల్గొన్నారు.



## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో "అయ్యప్ప మహా పడిపూజ" జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 25 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం "అయ్యప్ప మహా పడి పూజను ఘనంగా నిర్వహించారు". ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరై,స్వామి వారికి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు,భక్తులు. అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప నామస్మరణం,భజన పాటలు,భక్తి గీతాలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మీ, ఎమ్మెల్యే ఆత్రం సక్కు,ఐటీడీఏ పీవో వరుణ్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ చాహాత్ వాజ్పాయ్,,సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, దంపతులు, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు, ప్రజాప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 26న శంకరపట్నం మండలంలో సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం

శంకరపట్నం డిసెంబర్ 25 ప్రజాపాలన రిపోర్టర్: ఈనెల 26న భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకొనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య తెలిపారు. శంకరపట్నం మండలంలో అన్ని గ్రామాల్లో సిపిఐ జెండాలు ఎగురవేయాలని సిపిఐ, కార్మికులకు పిలుపునిచ్చారు.

సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ 98 సంవత్సరాలుగా బలహీన వర్గాలకు, రైతులకు, కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని, రేపు జరుపుకునే 98వ ఆవిర్భావ దినోత్సవం,అభివృద్ధి దినోత్సవం ఒక పండుగలాగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎం డి బాదుల్లా సిపిఐ నాయకులు బూడిదల శ్రీనివాస్ పాలెపు రాజు పిట్టల తిరుపతి తదితరులు పాల్గొన్నారు



## గాంధీనగర్లో బూర్గంపాడు టీం ఘనవిజయం.

బూర్గంపాడు ( ప్రజా పాలన.) 23 ప్రారంభించిన గాంధీనగర్ గణేష్ లయన్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ చివరి దశకు చేరుకుంది ఫైనల్స్ కి చేరుకున్న,గాంధీనగర్ గణేష్ లైన్స్ యూత్ ,బూర్గంపాడు టీం తో హోరా హోరీగా, తలబడగ, 2పరుగులు తేడాతో బూర్గంపాడు టీం ఘనవిజయం సాధించింది, 2 ప్లేస్ గాంధీనగర్ గణేష్ లయన్స్ యూత్ నిలిచింది....



## మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి జన్మదిన వేడుకలు బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో

ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 25 (ప్రజాపాలన,ప్రతినిది) : మాజీ ప్రధాని, భారతరత్న, అటల్ బీహార్ వాజ్పేయి జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఆర్థిక సామాజిక అభివృద్ధి రక్షణ సంస్కరణలను పల్లె నుండి పట్టణ అనుసంధాన విధానాలతో భారత ప్రజలకు సుపరిపాలన అందించిన వాజ్పేయి చిరస్మరణీయులని కొనియాడారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సేర్ల మురళిదర్, ధోని శ్రీశైలం, మండల అధ్యక్షుడు గణేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వందన, రాజేష్, సత్యం, సాయి కృష్ణ, దిగదేతుల రాధిక తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబానికి దళిత బంధు అమలు చేయాలి

జన్నారం, డిసెంబర్ 25, ప్రజాపాలన: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి దళితులకు దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని, తెలంగాణ తెలుగుదేశం ఉమ్మడి అదిలాబాద్ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాజేశ్వర్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో మాట్లాడుతూ దళితుల అభివృద్ధి రిజర్వేషన్ సాధించాలని ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం యూనిట్ల పంపిణీలో జాప్యం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళిత వర్గాల వారు దళిత బంధు కోసం ఎదురు అభ్యర్థిస్తున్నారని తెలిపారు. దళితుల ఉద్యమ సంఘాల ఆధ్వర్యంలో దళిత బంధు పథకం యూనిట్ల కంపెనీలో జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందరు దళితులకు దళిత బంధు యూనిట్ల ను పంపిణీ చేయాలని ఆయన సూచించారు. దళితులకు దళిత బందు పథకం సాధించు కొనుటకు దళితులకు సాధికారిత మద్దతు తెలుపుతామని మాట్లాడారు. అనంతరం దళితులందరికీ వెంటనే దళిత బంధు పథకం కల్పించాలని రాష్ట్ర, జిల్లాలో అన్ని గ్రామాల మండలాలలో కమిటీలు వేయడం జరుగుతుంది జరుగుతుందని తెలియజేశారు. వెంటనే దళిత బందు ప్రకటించాలి. అర్హులైన వారందరికీ దళిత బంధు ఇవ్వడం కోసం దరఖాస్తు చేసుకున్న అందరూ దళితులకు దళిత బంధు యూనిట్లను పంపిణీ చేయాలని ఆయన సూచించారు.



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అలేఖ్యఅశోక్..

తల్లాడ, డిసెంబర్ 25 (ప్రజాపాలన న్యూస్): మండలంలోని కేశవపురం గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో గ్రామ సర్పంచ్ అలేఖ్యఅశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంది సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యా అందించిన స్వీట్లను చర్చిలో పాస్టర్లకు పంపిణీ చేశారు. అనంతరం ఆమె గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇశ్రాయేలు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, గ్రామస్తులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించిన మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత వెంకటరెడ్డి

మధిర రూరల్ డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ విద్యాలత వెంకటరెడ్డి: క్రిస్మస్ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మరియు నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజు కుటుంబ సభ్యులతో మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ దంపతులు శ్రీమతి విద్యాలతా వెంకట్ రెడ్డిలు క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ శాంతి కరుణ సహనం ప్రేమ ప్రపంచానికి చాటి చెప్పిన యేసు క్రీస్తు బోధనలు శత్రువైన క్షమించే గొప్ప గూడెం గుణం సాటి మనుషుల్లో ప్రేమ పట్ల కరుణ సహనం అనే పదాలతో ముందుకెళ్లాలని మధిర నియోజకవర్గ మరియు ఖమ్మం జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు



## క్రికెట్ క్రీడలు ప్రారంభానికి ముఖ్య అతిథులు చేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర సమితి నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల కేంద్రంలోని దండేటికార్ శర్పంజి గార్డెన్ ప్రక్కన మంచాల మండల యువజన విభాగం అధ్యక్షుడు వనపర్తి బద్రీనాథ్ గుప్తా నిర్వహించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ స్థాయి (క్రికెట్ టోర్నమెంట్) మంచాల మండల ప్రీమియర్ లీగ్ ను భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు మానసికంగా శారీరకంగా ఎంతో చకచక్యంగా ఉండటం కోసం ఆరోగ్యం మెరుగుపరుడు కోసం యువతకు క్రీడోత్సవాలు ఎంతో అవసరం క్రీడలు యువతకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అని. మండల పరిధి జిల్లా స్థాయికి రాష్ట్ర స్తాయికి ఎదుగుదలకు కృషి చేస్తుందని. భవిష్యత్తులో జీవనం కొనసాగించడం కోసం ఎంతో తోడ్పాటు ఇస్తుందని. ( బంటి) ప్రశాంత్ కుమార్ రెడ్డి తెలిపారు, మంచాల సీఐ వెంకటేష్, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ యాచారం మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహుదూర్, పిఎసిఎస్ చైర్మన్ బుస పుల్లారెడ్డి, నాయకులు భద్రమోని యాదయ్య, జానకిల కిషన్ రెడ్డి, ఎడమ జంగారెడ్డి, నూతన గంటి శేఖర్, అమరేందర్ రెడ్డి, ప్రశాంతి యాదవ్, యాదగిరి, రావుల శంకర్, చిందం జంగయ్య, చీర వంశీ, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకురాలు కల్పన గాయత్రి

మేడిపల్లి, డిసెంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి)

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని వైయస్సార్ తెలంగాణ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మహిళా కోఆర్డినేటర్ కల్పన గాయత్రి ఆధ్వర్యంలో ఉప్పల్ బీరప్పగడ్డ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కల్పన గాయత్రి మాట్లాడుతూ వైయస్ షర్మిలమ్మ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చర్చిలో వైయస్సార్ తెలంగాణ పార్టీ శ్రేణులు ప్రార్థనలు జరిపి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో వైయస్ షర్మిలమ్మను ముఖ్యమంత్రిని చేసే వరకు అహర్నిశలు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మహిళ నాయకురాలు నందిని ,నాగేంద్రమ్మ పాస్టర్ రాంబాబు, తండుభాస్కర్ గంగాధర్ యాదవ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు



## షటిల్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ మారెళ్ళ మమత..

తల్లాడ, డిసెంబర్ 25 (ప్రజాపాలన న్యూస్):

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఏర్పాటుచేసిన షటిల్ పోటీలను గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడా పోటీలను ప్రశాంత వాతావరణంలో



జరుపుకోవాలని సూచించారు. యేసుక్రీస్తు పుట్టుక ఎంతో గొప్పదని, ఆయన సూచించిన ప్రేమ, శాంతి మార్గంలో నడవాలన్నారు. ఉద్యోగంలో స్థిరపడిన వారిని స్ఫూర్తిగా తీసుకొని యువకులు ముందుకు సాగాలన్నారు. గ్రామంలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయమన్నారు. అనంతరం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మేకల ప్రసాదరావు, పాల్వంచ ఎన్ ఐ ఇన్నవల్లి నాగభిక్షం, డాక్టర్ నాగరాజు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బార్వాద్ గ్రామంలో అంబరాన్నంటిన క్రిస్మస్ వేడుకలు

### కాంగ్రెస్ నాయకుల యస్.ఆనందం

వికారాబాద్ బ్యూరో 25 డిసెంబర్ ప్రజాపాలన : వికారాబాద్ జిల్లాలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటిన విధంగా ఘనంగా జరిగాయి. పిన్నలు పెద్దలు మహిళలు సంతోషంగా ప్రార్థన చేస్తూ మందిరంలో గడిపారు. ఏసుక్రీస్తుకు సంబంధించిన లఘునాటికలు ప్రేక్షకులను అలరించాయి. కరుణామయుడు శాంతి దూత ఏసుప్రభువు గురించి విశిష్ట వాక్యాలను పాస్టర్ రాజు భక్తులకు వివరించారు. కరోనాతో దేశంలోని ప్రజలు ఎంతో నష్టపోయారని ఆవేదన చెందారు. ఏసుక్రీస్తు ఎంతో గొప్ప దేవుడని ప్రజల విశ్వాసం అని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొన్నాయిల ఆనందం మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ దయ శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి సదా ఆచరణీయమని కొనియాడారు. క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలో ప్రజలు ఎప్పుడు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఏసుప్రభువు ఆశీర్వాదాలు పొందుతూ ప్రతి ఇంట్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా బతకాలని సూచించారు.

# దిద్దుబాటు ప్రారంభిస్తారా?

హైదరాబాద్: ట్రబుల్ షూటర్ దిగ్విజయ్‌సింగ్ తెలంగాణకు వచ్చి వెళ్లాక పార్టీలో ఏం జరుగుతుందనే ఆసక్తి రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో నెలకొంది.

టీపీసీసీలో నెలకొన్న విభేదాలు తారస్థాయికి చేరిన నేపథ్యంలో వాటి పరిష్కారం కోసం అధిష్టానం దూతగా వచ్చిన ఆయన ఏం చేస్తారన్నది ఇప్పుడు కాంగ్రెస్ కేడర్‌లో హాట్‌టాపిక్‌గా మారింది.

విశ్వసనీయ సమాచారం ప్రకారం త్వరలోనే రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు ఢిల్లీ నుంచి పిలుపు రానుంది. దిగ్విజయ్ పర్యటన అనంతరం హైలెవల్ కమిటీ ఆయనతో సమావేశమవుతుందని, ఆ సమావేశంలో వచ్చిన ప్రతిపాదనలపై చర్చించి రాష్ట్ర నేతలను ఒప్పించాకే దిద్దుబాటు చర్యలు ప్రారంభమవుతాయని సమాచారం.

అయితే అందరినీ మూకుమ్మడిగా రమ్మంటారా? లేక విడివిడిగా పిలిచి మాట్లాడతారా? అన్నదానిపై స్పష్టత రాలేదు. మొత్తంమీద త్వరలోనే రాష్ట్ర కాంగ్రెస్‌లో దిద్దుబాటు చర్యలు ప్రారంభమవుతాయని, మొదటగా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ స్థానంలో కొత్తగా సీనియర్ నాయకుడిని పంపిస్తారనే చర్చ జరుగుతోంది.

ఆ మాటల ఆంతర్యమేంటో?

కాంగ్రెస్ అధిష్టానం దిగ్విజయ్‌కు పెద్ద బాధ్యతే అప్పగించిందని ఆయన మాట్లాడిన మాటలను బట్టి అర్థమవుతోంది. ఎవరూ పార్టీ విషయాలను బహిరంగంగా మాట్లాడితే ఎంత పెద్ద నాయకుడినైనా ఉపేక్షించేది లేదని దిగ్విజయ్ హెచ్చరించడంపై పలు చర్చలు జరుగుతున్నాయి.

సీనియర్లను కంట్రోల్ చేయడంలో భాగంగానే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ కూడా జరుగుతోంది. ఇక పీసీసీ అధ్యక్ష పదవిని సమర్థంగా నిర్వహించడం గురించి కూడా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదవిని నిర్వర్తించడంలో వయసుతో పనిలేదని, అనుభవం లేకపోయినా అందరినీ కలుపుకొని వెళ్తే విజయవంతం కావచ్చని ఆయన ఇచ్చిన సలహా రేవంత్ వ్యవహారశైలిని ఉద్దేశించి చేసిందేనని కాంగ్రెస్ నేతలంటున్నారు.

ఉన్నతస్థాయి కమిటీకి దిగ్విజయ్ నివేదిక!

తన రెండు రోజుల హైదరాబాద్ పర్యటనలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పరిస్థితులను అవగాహన చేసుకున్న దిగ్విజయ్‌సింగ్... పార్టీ అధిష్టానానికి నివేదిక ఇవ్వనున్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవెళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |


# ఓపెన్‌టాప్ వాహనాల్లో సఫారీ రైడ్

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్)ని సందర్శించే వారికి సరికొత్త అనుభూతిని కల్పించేందుకు అటవీశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. సఫారీ రైడ్లను సందర్శకులు ఆస్వాదించేందుకు వీలుగా ప్రత్యేక ఓపెన్‌టాప్ వాహనాలు ప్రవేశపెట్టింది.

సఫారీ రైడ్లను సందర్శకులు ఆస్వాదించేందుకు వీలుగా ప్రత్యేక ఓపెన్‌టాప్ వాహనాలు ప్రవేశపెట్టింది. ట్రీటాప్ కాటేజీ, మట్టి ఇల్లు సహా బస చేసేందుకు అధునాతన సౌకర్యాలతో కూడిన కాటేజీలను నిర్మించింది. వీటిని జనవరి 10న అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించే అవకాశం ఉన్నది. సఫారీ రైడ్లను మరింత విస్తరించేందుకు ప్రస్తుతం ఉన్న 6 వాహనాలకు అదనంగా 8 వాహనాలను సమకూర్చారు. మన్ననూరులోని కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం సెంటర్‌లో ఆరు కాటేజీలను నిర్మిస్తున్నారు.

సఫారీ రైడ్‌లకు మరింత డిమాండ్

అడవి జంతువులను వీక్షించేందుకు ఏటీఆర్‌లో అటవీశాఖ ప్రవేశపెట్టిన వాహనాలకు డిమాండ్ మరింత పెరుగుతున్నది. దీంతో అధికారులు మరో రెండు సఫారీ మార్గాలను అభివృద్ధి చేస్తున్నారు. ఉమామహేశ్వరం ఆలయం చివర, కొల్లం నుంచి రెండు కొత్త మార్గాలను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సందర్శకులను ఫర్హాబాద్ గేటు ద్వారా అడవిలోకి తీసుకెళ్లి గుండం గేటు ద్వారా బయటకు తీసుకొస్తున్నారు. మొత్తం రైడ్ సుమారు 50 కిలోమీటర్లు. 3 గంటల సఫారీలో సందర్శకులు చెంచుల గుడిసెలు, వారి జీవనశైలి చూసే అవకాశం ఉంటుంది. అమ్రాబాద్‌తోపాటు ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో సఫారీ రైడ్‌లు నిర్వహించేందుకు 5 ఓపెన్‌టాప్ వాహనాలను కొనుగోలు చేస్తున్నట్టు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

# 'ఉపాధి'లో ఆన్‌లైన్ హాజరు!

హైదరాబాద్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమల్లో కేంద్రం మరిన్ని కఠిన నిబంధనలను అమల్లోకి తెచ్చింది. జనవరి 1 నుంచి ఈ పథకం కింద చేపట్టే అన్నిరకాల పనులను నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ (ఎన్ఎంఎంఎస్) ద్వారా నమోదు చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఉపాధి పనుల్లో కూలీల 'మాన్యువల్ అటెండెన్స్'కు చెల్లుచీటీ పలికింది.

ఇకపై లైవ్ లొకేషన్‌లో మొబైల్ యాప్ ద్వారానే అన్నిరకాల పనులకు సంబంధించిన పనుల వివరాలు, కూలీల హాజరును నమోదు చేయాలని స్పష్టం చేసింది. అయితే వ్యక్తిగత మరుగుదొడ్లు, సోక్ పిట్స్, క్యాటిల్ షెడ్స్ తదితర వ్యక్తిగత ప్రయోజన పనులు, ప్రాజెక్టులకు మాత్రం ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శులకు, ఉపాధి హామీ పథకం కమిషనర్లకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని ఉపాధిహామీ పథకం అమలు డైరెక్టర్ ధర్మవీర్ ఝా ఉత్తర్వులను పంపించారు. ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయడం, పౌర సమాజం పర్యవేక్షణకు వీలుగా కొత్త నిబంధనలు తెచ్చినట్టు అందులో పేర్కొన్నారు.



ఇప్పటికే మొదలు..

ఉపాధి హామీ కూలీల హాజరును రోజుకు రెండుసార్లు తప్పనిసరిగా ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా లైవ్ లొకేషన్‌లో క్యాప్చర్ చేసి అప్‌లోడ్ చేయాలనే నిబంధనను కేంద్రం ఈ ఏడాది మే నెలలోనే తీసుకొచ్చింది. కూలీల అటెండెన్స్ రోజుకు రెండుసార్లు సమయంతో సహా నమోదయ్యేలా, కూలీల ఫొటోలను జియోట్యాగ్ చేసేలా ఏర్పాట్లు చేసింది.

అయితే ఇరవై మందికిపైగా కూలీలు పనిచేసే సైట్లలో మాత్రమే వాటిని అమలు చేశారు. ఇప్పుడు ఉపాధి హామీ కింద చేపట్టే అన్ని పనుల్లో (వ్యక్తిగత ప్రయోజన పనులు మినహా) ఎన్ఎంఎంఎస్ ద్వారానే కూలీల హాజరు నమోదు చేయాలని తాజాగా కేంద్రం ఆదేశించింది. జనవరి 1 నుంచి ఈ విధానాన్ని కచ్చితంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది.

ఆన్‌లైన్ నమోదులో ఇబ్బందులెన్నో..

ఉపాధి హామీ పనులు జరిగే మారుమూల ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ సమస్య ఉండటం, అందరికీ స్మార్ట్‌ఫోన్లు, డేటా లేకపోవడం వంటి సమస్యల వల్ల ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా కూలీల అటెండెన్స్ నమోదు ఇబ్బందికరమేనని క్షేత్రస్థాయిలో ఈ పథకం పరిశీలకులు చెప్తున్నారు. కూలీలు చేసే పనుల కొలతలు, పరిమాణం ప్రకారమే కూలి డబ్బు ఇస్తున్నపుడు కొత్త నిబంధనలు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే సరిగా పని, కూలి సొమ్ము అందక ఉపాధి హామీ పథకానికి గ్రామీణ పేదలు దూరమవుతున్నారని అంటున్నారు. లైవ్ లొకేషన్‌లో మొబైల్ యాప్ ద్వారా అటెండెన్స్ నమోదు వంటి చర్యలు మరింత ప్రతిబంధకంగా మారతాయని స్పష్టం చేస్తున్నారు.

# సామాజిక సేవలోనూ ఆదర్శంగా రెడ్లు

మాదాపూర్: వ్యాపారంలో వచ్చిన లాభాలను సామాజిక సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తూ ఇతర కులాల వారికి కూడా రెడ్లు ఆదర్శంగా నిలుస్తున్నారని నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శనివారం హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో రెడ్డి బిజినెస్ కాన్‌క్లేవ్-2022 అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులతోపాటు ఆర్థికరంగ నిపుణులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఎంటర్‌ప్రెన్యూర్లు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న సాక్షి మీడియా గ్రూప్ ఫైనాన్స్ డైరెక్టర్ వైఈపీ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించి ఇటువంటి వేదిక ఏర్పాటు చేసి అందరినీ ఒక్కతాటిపైకి తేవడం మంచి విషయమన్నారు. దీనివల్ల కొత్తగా వ్యాపార రంగంలోకి వస్తున్న వారికి చాలా విషయాలు తెలుస్తాయని చెప్పారు. రెడ్డి సామాజిక వర్గంలోనూ ఎందరో పేదలు ఉన్నారని... వారికి ఇలాంటి సదస్సులు ఎంతో ఉపయోగంగా ఉంటాయన్నారు.

ఈ సందర్భంగా పలువురు ఆర్థిక నిపుణులు, పలు కంపెనీల సీఈవోలు వ్యాపార మెళకువలను పంచుకున్నారు. వచ్చే ఐదేళ్లలో 5 వేల మంది ఔత్సాహిక వ్యాపారస్తులకు తాము ఎన్నుకున్న రంగాల్లో రాణించేందుకు ఈ కాన్‌క్లేవ్ తోడ్పాటునందిస్తుందని నిర్వాహకుడు భరత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌కే గ్రూప్ సీఎండీ, క్రెడాయ్ జాతీయ ఉపాధ్యక్షుడు గుమ్మి రామ్‌రెడ్డి, సౌభాగ్య గ్రూప్ సీఎండీ సీహెచ్ చంద్రారెడ్డి, టీఎస్ ఏవియేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ వీఎన్ భరత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జయంతిరెడ్డి, డాక్టర్ సుధారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నాన్నతో నడచి వెళ్లి.. శవమై ఇంటికి కరెంటు షాక్‌తో చిన్నారి దుర్మరణం

ఖానాపూర్: అప్పటివరకు ఆ చిన్నారి.. అక్క తమ్ముడితోపాటు స్థానిక పిల్లలతో సరదాగా ఆడుకుంది. అప్పుడే ఇంటికి వచ్చిన తండ్రికి ఇంట్లో నీళ్లు లేవని.. నల్లా రావడం లేదని ఇల్లాలు చెప్పింది. వెంటనే తండ్రి బోరు మోటార్ ఆన్ చేయడానికి బయల్దేరాడు. చిన్న కూతురు తానూ వస్తానని మారాం చేసింది. కాదనలేక.. చిన్నారిని వెంట తీసుకుని వెళ్లాడు. తండ్రి మోటార్ ఆన్ చేస్తుండగా, చిన్నారి అక్కడే ఉన్న విద్యుత్ తీగకు తగిలి షాక్‌కు గురైంది.



తండ్రి కళ్లముందే గిలగిలా కొట్టు కుంటూ కూతురు చనిపోయిన ఈ విషాద ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం కొలాంగూడ పంచాయతీ పరిధిలోని దేవునిగూడెంలో శనివారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాడావి నాశిక్-విజయలక్ష్మి దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు. నాశిక్ ఉదయం కూలి పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చారు.

స్నానం చేయడానికి నీళ్లు లేకపోవడంతో డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీరు సరఫరా చేసే మోటార్ ఆన్ చేయడానికి వెళ్తుండగా చిన్న కూతురు మాలశ్రీ(5) తానూ వస్తానని మారాం చేసింది. కాదనలేక ఆమెను తీసుకుని వెళ్లాడు. అయితే అప్పటికే చీకటి పడడంతో కూతురును పక్కన నిలిపి నాశిక్ మోటార్ ఆన్ చేస్తుండగా, మాలశ్రీ సమీపంలో విద్యుత్ తీగకు తగిలింది. షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. కళ్ల ముందే కూతురు ప్రాణాలు పోతున్నా నాశిక్ ఏమీ చేయలేకపోయాడు. స్థానికులు వచ్చే సరికి బాలిక చనిపోయింది. కూతురును పట్టుకుని తండ్రి రోదించిన తీరు అందరినీ కలచివేసింది.

# టిఫిన్ డబ్బులు అడిగినందుకు దాడి కొత్తగూడెంలో పోలీసుల దాష్టీకం

కొత్తగూడెం అర్బన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఓ కానిస్టేబుల్, సీఐ దాష్టీకానికి పాల్పడ్డారు.

దివ్యాంగుడనే కనికరం కూడా చూపకుండా ఓ యువకుడితోపాటు మరో వ్యక్తిని చితకబాదారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం.. కొత్తగూడెం సూపర్‌బజార్ సెంటర్‌లోని ఓ టిఫిన్ సెంటర్‌లో విజయ్ అనే దివ్యాంగుడు, శంకర్‌నాయక్ పని చేస్తున్నారు.



త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసే నాగేశ్వరరావు నిత్యం అక్కడ టిఫిన్ చేస్తుంటాడు. శుక్రవారం టిఫిన్ చేశాక కానిస్టేబుల్‌ను విజయ్, శంకర్‌నాయక్ డబ్బులు అడగ్గా చెల్లించకుండానే వెళ్లిపోయాడు. తిరిగి రాత్రి 10:30 గంటలకు సీఐతో కలసి పెట్రోలింగ్‌కు వచ్చిన నాగేశ్వరరావు.. సమయం దాటినా ఇంకా టిఫిన్ సెంటర్ ఎందుకు మూసేయలేదంటూ విజయ్, శంకర్‌నాయక్‌లను చితకబాదారు.

నాగేశ్వరరావు అప్పుడప్పుడూ వచ్చి మద్యానికి డబ్బు ఇవ్వాలని కూడా అడుగుతుంటాడని బాధితులు ఆరోపించారు. ఈ దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఉన్నతాధికారులను కోరారు. ఈ ఘటనపై సీఐ అబ్బయ్యను వివరణ కోరగా టిఫిన్ సెంటర్ బంద్ చేయాలని చెప్పామే తప్ప కొట్టలేదన్నారు.

## 'ప్రైవేటు'ను తట్టుకుని ఆర్టీసీ నిలవాలి: రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

# ట్యాంక్‌బండ్‌పై జెండా ఊపి 50 కొత్త బస్సులు ప్రారంభం

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రైవేటు వాహనాల సంఖ్య కోటిన్నరను మించినందున వాటి రూపంలో ఆర్టీసీకి భారీగానే పోటీ ఉంటుందని, ఆ పోటీని తట్టుకుని ఆర్టీసీ నిలవాల్సిన అవసరం ఉందని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు.

ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో కాకుండా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలంటే ప్రచారం అవసరమని, ప్రజల్లోకి వెళ్లి ప్రయాణికులను తనవైపు తిప్పుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.




ఈ విషయంలో అధికారులు, ఆర్టీసీ ఉద్యోగులు చొరవ తీసుకుని పనిచేయాలన్నారు. ఆర్టీసీ కొత్తగా సమకూర్చుకున్న 50 బస్సులను ఆయన శనివారం ట్యాంక్‌బండ్‌పై ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ సజ్జనార్‌తో కలిసి జెండా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త బస్సులన్నింటితో పరేడ్ చేయించటం విశేషం. అనంతరం మంత్రి మాట్లాడుతూ, రాబోయే మూడు నెలల్లో మరో 760 బస్సులు కొత్తగా వస్తాయన్నారు.

దీంతో ఆర్టీసీలో మొత్తం బస్సుల సంఖ్య 10 వేలకు చేరుతుందన్నారు. కరోనా, ఆర్టీసీలో భారీ సమ్మె ప్రభావంతో నష్టాలు భారీగా పెరిగాయని, ఇప్పుడిప్పుడే కొంత తగ్గుతున్నాయని మంత్రి పువ్వాడ చెప్పారు. ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ గతంలో నెలకు రూ.100 కోట్లను మించి ఉన్న నష్టాలను ఇప్పుడు రూ.70 కోట్లకు తగ్గించామని తెలిపారు. ప్రస్తుతం సగటున రోజుకు 30 లక్షల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని వివరించారు.

ఇటీవల డీజిల్ సెస్‌ను మాత్రమే సవరించామని, టికెట్ చార్జీలను పెంచలేదని చేశారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ ఈ కొత్త బస్సుల్లో ఆధునిక ఏర్పాట్లున్నాయని, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ముందే ప్రయాణికులను హెచ్చరించే అలారం, ఎల్‌ఈడీ డిస్‌ప్లే బోర్డులు, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ, లైవ్ ట్రాకింగ్ వసతి ఉన్నాయని వివరించారు. కొద్ది రోజుల్లో 300 ఎలక్ట్రిక్ బస్సులను నగరంలో నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

ఊ ఎ వ ం ది న్పష్టం ఉ

కార్యక్రమంలో రవాణా శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రవీందర్, రవాణాశాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్, ఈడీలు మునిశేఖర్, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, యాదగిరి, వినోద్, సీపీఎం కృష్ణకాంత్, సీఎంఈ రఘునాథరావు, సీటీఎంలు విజయ్‌కుమార్, జీవన్‌ప్రసాద్, మోహన్(అశోక్ లేలాండ్), ఎంజీ ఆటోమోటివ్స్ ఎండీ అనిల్ ఎం కామత్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికల జోరు

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును చూసి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు.

నిజామాబాద్ జిల్లా వేల్పూర్, మోర్తాడ్ మండలాల నుంచి బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీలకు చెందిన వార్డు సభ్యులు, నాయకులు, యూత్ సభ్యులు సుమారు 200 మంది శనివారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఖమ్మంలోని తెలంగాణభవన్‌లో శనివారం తిరుమలాయపాలెం రూరల్ మండలంలోని పిండిప్రోలుకు చెందిన 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి ఎమ్మెల్సీ తాతా మధు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో చిన్నకొండూరు, పెద్దకొండూరు గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే గాదరి కిశోర్ నివాసంలో తాళ్లసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. నల్లగొండ జిల్లా హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సమక్షంలో అనుముల మండలం కొత్తపల్లి, చింతగూడెం గ్రామాలతోపాటు తిరుమలగిరి సాగర్ మండలానికి చెందిన సుమారు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకొన్నారు.

## దేశ ప్రజలకు సీఎం క్రిస్మస్ శుభాకాంక్షలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర, దేశ ప్రజలకు సీఎం కె.చంద్రశేఖర్ రావు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి, కరుణ, సహనం, ప్రేమ విలువలను ప్రపంచానికి చాటిన ఏసుక్రీస్తు బోధనలు విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేశాయని ఆయన పేర్కొన్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నప్పటికీ.. మానవీయ విలువలు మృగ్యమైపోతున్న నేటి కాలంలో.. క్రీస్తు బోధ నలు ఆచరణీయమని స్పష్టం చేశారు. శత్రువునైనా క్షమించే గొప్ప గుణం, సాటి మనుషులపై ప్రేమ, కరుణ, సహనం అనే సద్గుణాల ఆచరణ అనివార్యమైనదని తెలిపారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరికీ లభించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

మంత్రుల శుభాకాంక్షలు

రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవులు కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్ ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని ప్రార్థించారు. ఈ మేరకు వారు శనివారం వేర్వేరు ప్రకటనల్లో క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్వాసితులకు ఇచ్చేందుకు నిధుల్లేవా?

భువనగిరి: బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

యాదాద్రి జిల్లా భువనగిరి మండలంలోని బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులు పరిహారం కోసం ప్రాజెక్టు కట్టపై చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం 26వ రోజుకు చేరాయి.

ఈ సందర్భంగా వారి దీక్షాశిబిరాన్ని ఎంపీ వెంకట్‌రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ భూ నిర్వాసితులకు ఎంత పరిహారం ఇచ్చారు..? బస్వాపూర్ నిర్వాసితులకు ఎంత చెల్లిస్తున్నారో చె ప్పాలన్నారు. వాస్తు బాగోలేదని రూ.650 కోట్లు ఖ ర్చు చేసి సచివాలయం నిర్మిస్తున్న ప్రభుత్వం వద్ద నిర్వాసితులకు ఇవ్వడానికి డబ్బులు లేవా? అని ప్రశ్నించారు.

సీఎం కేసీఆర్ మంచి మనసుతో నిర్వాసితులకు రూ.350 కోట్లు వెంటనే చెల్లించాలని కోరారు. బస్వాపూర్ ప్రాజెక్టు పేరుతో తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని మూసీ నుంచి పెద్ద ఎత్తున ఇసుక తరలిస్తూ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. బస్వాపూర్ నిర్వాసితులకు కొత్త అవార్డు ప్రకటించాలని, వారికి న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. పరిహారంపై హామీ ఇవ్వని పక్షంలో ఈ నెల 27న రిజర్వాయర్ కట్టపై వంటావార్పు చేపడతామని, అందులో తాను పాల్గొంటానని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, పలువురు నిర్వాసితులు కంటతడి పెట్టడంతో వారిని ఆయన ఓదార్చారు

## రైతుల సంక్షేమంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు: వై.ఎస్. షర్మిల

హైదరాబాద్: రైతుల సంక్షేమం గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల అన్నారు.

రాష్ట్రంలో కల్లాలపైనే రైతుల గుండెలు ఆగిపోతున్నా, పురుగుమందు తాగి నురగలు కక్కి చచ్చిపోతున్నా..పట్టించుకోని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు దొరకు పంజాబ్, హరియాణా రైతులే కనబడతారని ఎద్దేవా చేశారు.

## ఏపీకి 3,300 'సంక్రాంతి' బస్సులు

హైదరాబాద్: సంక్రాంతికి హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్లే ఏపీవాసుల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ఆర్టీసీలు పెద్ద సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడపనున్నాయి.

ఇప్పటికే ఏపీఎస్‌ఆర్టీసీ హైదరాబాద్ నుంచి ఆంధ్రాలోని వివిధ ప్రాంతాలకు 1,800 బస్సులు నడపాలని నిర్ణయించగా తాజాగా టీఎస్‌ఆర్టీసీ దాదాపు 1,500 బస్సులు నడిపేందుకు కసరత్తు చేస్తోంది.




గత రెండేళ్లలో కోవిడ్ తీవ్రత వల్ల సిటీ నుంచి వెళ్లే ప్రయాణికుల సంఖ్య తగ్గడంతో ఆ మేరకు బస్సులు తగ్గించిన ఇరు ఆర్టీసీలు.. ప్రస్తుతం భారీగా బస్సు సర్వీసులు పెంచాయి. ఈసారి నగరం నుంచి ఏపీకి దాదాపు 15లక్షల మంది వెళ్లే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. జనవరి 6 నుంచి 14 వరకు కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, ఒంగోలు వైపు వెళ్లే బస్సులను సీబీఎస్ (ఓల్డ్ హాంగర్) నుంచి నడపనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కృష్ణకిషోర్ నాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. మరోవైపు తెలంగాణ ఆర్టీసీ ఆంధ్రావైపు వెళ్లే బస్సులను దిల్‌సుఖ్‌నగర్ నుంచి వరంగల్ వైపు వెళ్లే బస్సులను ఉప్పల్ నుంచి, కరీంనగర్‌వైపు వెళ్లే బస్సులను జేబీఎస్ నుంచి నడిపేందుకు సన్నాహాలు చేస్తోందని అధికారులు తెలిపారు.

ప్రత్యేక చార్జీలు లేకుండానే..

నిజానికి రెండు ఆర్టీసీలు నడిపే ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు సరిపోవు. ఎక్కువ మంది రైళ్లలో వెళ్లనుండగా అంతకంటే ఎక్కువ మంది సొంత, ప్రైవేటు వాహనాల్లో వెళుంటారు. కొంతకాలంగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులతోపాటు కార్లు, మినీ బస్సుల వల్ల ఆర్టీసీకి భారీగా నష్టం వాటిల్లుతోంది. దీంతో ప్రయాణికులను ఆకట్టుకొనే క్రమంలో ఇరు ఆర్టీసీలు పండుగ స్పెషల్ బస్సుల్లో విధించే 50 శాతం అదనపు చార్జీని రద్దు చేశాయి.

తెలంగాణ ఆర్టీసీ ఏపీ, కర్ణాటకతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు రెగ్యులర్ సర్వీసులు కాకుండా 4,233 అదనపు బస్సులు నడపనున్నట్లు ప్రకటించింది. ఏపీఎస్ ఆర్టీసీ నిత్యం హైదరాబాద్ నుంచి ఏపీలోని వివిధ ప్రాంతాలకు 352 బస్సులను నడుపుతోంది. పండుగ నేపథ్యంలో ఆ బస్సులకు అదనంగా 1,800 స్పెషల్ బస్సులు తిప్పనున్నట్లు ప్రకటించింది.

## పాత వ్యాధులు.. కొత్త సవాళ్లు!

ముంబై, రాంచీ, అహ్మదాబాద్, మళ్లప్పురం, హైదరాబాద్.. ఈ ప్రాంతాలన్నింటా ఇటీవల కొత్తగా కలకలం మొదలైంది. దానికి కారణం తట్టు (మీజిల్స్) వ్యాధి మళ్లీ విజృంభించడమే.. ఈ ఏడాది ఏకంగా 16వేల మంది పిల్లలకు తట్టు వ్యాధి సోకడం వైద్య నిపుణులను ఆందోళనకు గురిచేస్తోంది. టీకాలు వేసుకోకపోవడమే దీనికి కారణమని కొందరు అంటున్నా.. కేవలం ఒక్కసీజన్‌లో దేశంలో ఇంతమందికి మీజిల్స్ సోకడం అసాధారణమని వైద్య నిపుణులు అంటున్నారు.

ఒక్క మన దేశంలోనేకాదు.. అమెరికా, బ్రిటన్, పలు యూరప్ దేశాల్లోనూ కొద్దినెలలుగా వైరల్, బ్యాక్టీరియల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. అందులోనూ బాధితులు ఎక్కువగా పిల్లలే. వరుస కోవిడ్ వేవ్‌ల తర్వాత పరిస్థితి చక్కబడుతున్న సమయంలో (చైనా, మరికొన్ని దేశాలు మినహా) ఇతర వైరల్ వ్యాధుల దాడి పెరగడంపై నిపుణులు అనుమానాస్పదంగానే స్పందిస్తున్నారు. దీనికి ప్రత్యేకమైన కారణాలేమైనా ఉన్నాయా అన్నదానిపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయి కూడా.

ఈ ఏడాది అక్టోబర్‌లో ముంబైలో పెద్ద సంఖ్యలో తట్టు కేసులు నమోదయ్యాయి. ఆ నెల 26వ తేదీ నాటికి ఇరవై మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు కూడా. తర్వాత రాంచీ, అహ్మదాబాద్, మళ్లప్పురంలో..తాజాగా తెలంగాణలోనూ వందల సంఖ్యలో ఈ వ్యాధి కేసులు నమోదవడం గమనార్హం. ముంబైలో మరణించిన పిల్లల్లో ఒక్కరు మాత్రమే తట్టు నిరోధక టీకా వేసుకున్నట్టు పరీక్షల ద్వారా తెలిసింది. కాకపోతే రెండు డోసులు వేసుకోవాల్సిన టీకా ఒక డోసు మాత్రమే వేసుకున్నట్టు గుర్తించారు.

అమెరికాలో గత మూడు నెలల కాలంలో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అదుపు చేయలేనంతగా తీవ్రమయ్యాయి. చాలామంది పిల్లలు రెస్పిరేటరీ సైనిటికల్ వైరస్ బారిన పడుతున్నారు. పెద్దల్లో సాధారణ జలుబు మాదిరి లక్షణాలతో కనిపించే ఈ వ్యాధి.. పిల్లల్లో మాత్రం ఆందోళనకర స్థాయికి చేరుతుంది. గత ఏడాది కాలంలో ఈ వ్యాధి కనీసం మూడు సార్లు ప్రభావం చూపిందని న్యూయార్క్‌లోని మైమోనైడ్స్ పీడియాట్రిక్ సీనియర్ వైద్యులు రబియా ఆఘా తెలిపారు.

రోగుల తాకిడిని తట్టుకునేందుకు ఐసీయూ వార్డు సామర్థ్యాన్ని రెట్టింపు చేశామని పేర్కొన్నారు. మూడు, నాలుగేళ్ల పిల్లలకు సోకుతున్న ఈ వ్యాధి మామూలుగా తట్టుకోగలిగిన స్థాయిలోనే ఉంటుందని.. ఈసారి మాత్రం లక్షణాలు బాగా తీవ్రంగా కనిపిస్తున్నాయని ఆమె వివరించారు. ఇక గత నెలలో అమెరికాలో ఇన్‌ఫ్లూయెంజాతో ఆస్పత్రుల్లో చేరినవారి సంఖ్య గత పదేళ్లలోనే అత్యధికమని అక్కడి వైద్య నిపుణులు చెప్తున్నారు.

బ్రిటన్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు స్ట్రెప్టోకాకస్ బ్యాక్టీరియా కారణంగా 16 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. కోవిడ్‌కు ముందు అంటే 2017 -18 సీజన్‌లో మాత్రమే ఈస్థాయి ఇన్ఫెక్షన్లు, మరణాలు సంభవించాయని గణాంకాల ద్వారా తెలుస్తోంది. స్ట్రెప్టోకాకస్ బ్యాక్టీరియాతో గొంతునొప్పి, టాన్సిలైటిస్ వంటి లక్షణాలు ఉంటాయి. అరుదుగా మాత్రం మెనింజైటిస్ వంటి ప్రాణాలమీదికి వచ్చే ఆరోగ్య సమస్యలను తెచ్చిపెడుతుంది. అయితే ఈ ఏడాది మరణాల సంఖ్య మాత్రం అసాధారణంగా పెరిగిందని లండన్‌లోని పిల్లల వైద్యుడు రోని చుంగ్ అంటున్నారు.

పిల్లల్లో ఈ ఏడాది వైరల్ వ్యాధులు ఎక్కువగా కనిపిస్తుండటం వెనుక కోవిడ్ సమయంలో విధించిన లాక్‌డౌన్లు కారణం కావచ్చని కొందరు వైద్య నిపుణులు అంటున్నారు. వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు ప్రపంచదేశాలన్నీ లాక్‌డౌన్లు విధించాయి. చాలా దేశాల్లో పిల్లలను పాఠశాలలకు, నర్సరీలకు పంపలేదు. వారంతా ఈ ఏడాది మళ్లీ పాఠశాలలకు, నర్సరీలకు వెళుతున్నారు. ఇది ఆర్ఎస్‌వీ, జలుబు, స్ట్రెప్టోకాకస్ బ్యాక్టీరియా సమస్యలు విజృంభించేందుకు కారణమవుతోందని అంచనా. ఇక కోవిడ్ సోకిన పిల్లల రోగనిరోధక వ్యవస్థ బలహీనపడటం వల్ల కూడా ఈ ఏడాది వ్యాధులు ఎక్కువయ్యేందుకు కారణం కావచ్చని కొందరు నిపుణులు అంచనా వేస్తున్నారు.

కోవిడ్ వచ్చిన తొలి ఏడాది బ్రిటన్‌తోపాటు అమెరికా, జర్మనీ ఆస్ట్రేలియాల్లో శ్వాసకోశ సంబంధిత సమస్యలు బాగా తగ్గిపోయాయని.. ఈ ఏడాది మళ్లీ అధిక సంఖ్యలో నమోదవడం చూస్తే కోవిడ్ లాక్‌డౌన్లను అనుమానించాల్సి వస్తోందని క్వీన్స్ యూనివర్సిటీ వైరాలజిస్ట్ కానర్ బామ్‌ఫర్డ్ తెలిపారు. జర్మనీలో 2021 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఆర్ఎస్‌వీ వ్యాధి 2017-2019 మధ్యకాలం కంటే యాభై రెట్లు ఎక్కువగా నమోదైనట్లు.. న్యూజిలాండ్‌లో 2021లోనే ఆర్ఎస్‌వీ కేసులు ఎక్కువైనట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

కోవిడ్ సోకితే రోగ నిరోధక వ్యవస్థ బలహీన పడుతుందని, తర్వాతి కాలంలో వైరల్ సమస్యలు పెరుగుతాయని చెప్పేందుకు ఇప్పటివరకు శాస్త్రీయ ఆధారాలేవీ లేవని పిల్లల వైద్య నిపుణురాలు రబియా ఆఘా తెలిపారు. ఈ ఏడాది వ్యాధుల బారినపడ్డ పిల్లలు ఎక్కువగానే ఉన్నా.. వచ్చే ఏడాదికల్లా పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే అవకాశాలు ఎక్కువని పేర్కొన్నారు.ఏదేమైనా వ్యాధుల నుంచి పిల్లలను రక్షించుకునేందుకు భౌతిక దూరాన్ని పాటించడం, రద్దీ ప్రాంతాల్లో తిరగకపోవడం, మాస్కులు ధరించడం, గాలి, వెలుతురు బాగా ఆడేలా చూడటం అవసరమని అమెరికాకు చెందిన సీడీసీ (సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్) మళ్లీ హెచ్చరికలు చేయడం మొదలుపెట్టింది. మాస్కులు ధరించాలని స్పష్టం చేసింది.

భారత్‌లో సమీప భవిష్యత్తులో టైఫాయిడ్ జ్వరాలు విరుచుకుపడే అవకాశమున్నట్టు ప్రముఖ వైరాలజిస్ట్ గగన్‌దీప్ కాంగ్ ఇటీవల హెచ్చరించారు. ఈ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా ఏటా 1.28 - 1.61 లక్షల మందిని బలితీసుకుంటుండగా.. ఇందులో 40శాతం మరణాలు భారత్‌లో సంభవిస్తున్నవే. ఈ వ్యాధి రక్షణకు టీకా ఉన్నప్పటికీ ఖరీదు ఎక్కువ కావడంతో చాలామంది తీసుకోవడం లేదని.. ఫలితంగా రానున్న పదేళ్లలో మరణాల సంఖ్య రెట్టింపు అవుతుందని, వ్యాధి బారినపడే వారి సంఖ్య ఏకంగా 4.6 కోట్లకు చేరుతుందని ఆమె హెచ్చరించారు.



## టాప్ గేర్ టీమ్ నుంచి ఆది సాయికుమార్‌కు బర్త్‌డే విషెస్

'ప్రేమ కావాలి' అంటూ కెమెరా ముందుకొచ్చి తన విలక్షణ నటనతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్నారు యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో ఆది సాయి కుమార్.

2011లో ఇండస్ట్రీలో అడుగు పెట్టి వైవిధ్యభరితమైన కథలతో అలరిస్తున్నారు. రోల్ ఎలాంటిదైనా సరే అందులో లీనమవుతూ ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ క్లాస్, మాస్ ఆడియన్స్ మెప్పు పొందుతున్నారు. 2011 సంవత్సరంలో ప్రేమ కావాలి సినిమాకు గాను దక్షిణాది ఫిలిం ఫేర్ అవార్డుల్లో ఉత్తమ నూతన నటుడిగా పురస్కారం అందుకున్నారు ఆది.




ఈ ఏడాది కూడా ఎన్నో రకాల పాత్రలతో ప్రేక్షకులను థ్రిల్ చేశారాయన. ప్రస్తుతం ఆయన తెలుగులో టాప్ గేర్ సినిమా చేస్తున్నారు. కె. శశికాంత్ దర్శకత్వంలో కేవీ శ్రీధర్ రెడ్డి నిర్మాణ సారథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా డిసెంబర్ 30న రిలీజ్ కానుంది. నేడు (డిసెంబర్ 23) ఆది సాయి కుమార్

## ఆ వార్తలను ఖండించిన సూర్య సినిమా నిర్మాత

సూర్య హీరోగా దర్శకుడు వెట్రిమారన్ 'వాడివాసల్' అనే చిత్రాన్ని ఇటీవల ప్రకటించారు.

ఇప్పటికీ చిత్రీకరణ ప్రారంభంకాకపోవడంతో ఆ సినిమా ఆగిపోయిందంటూ వదంతులు వ్యాపించాయి. దీనిపై కోలీవుడ్ మీడియా.. చిత్ర నిర్మాత కలైపులి ఎస్. థానును ప్రశ్నించగా ఆయన స్పందించారు. ఆ వార్తలను ఖండించిన ఆయన అలాంటి అసత్య ప్రచారాలు చేయొద్దని కోరారు. కొందరు పది నిమిషాల్లో ఫేమ్ పొందేందుకు అలా చేస్తుంటారని, సినీ అభిమానులు వాటిని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. ఆ చిత్రం ఇంకా ప్రీ ప్రొడక్షన్ దశలోనే ఉందని వెల్లడించారు.




సి. ఎస్. చెలప్ప రాసిన 'వాడివాసల్' అనే నవల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కనుంది. తమిళనాడులో ప్రసిద్ధిగాంచిన జల్లికట్టు ఆటకు సంబంధించిన కథాంశంతో రూపొందనుంది. మరోవైపు, ప్రముఖ దర్శకుడు బాల దర్శకత్వం వహిస్తున్న ఓ సినిమా నుంచి సూర్య వైదొలిగిన

## కేజీఎఫ్-3 మూవీపై క్రేజీ అప్ డేట్.. టాలీవుడ్ హీరో సినిమా తర్వాతే..!

కేజీఎఫ్, కేజీఎఫ్-2 చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ప్రభంజన సృష్టించిన సంగతి తెలిసిందే. యశ్ అభిమానులు కేజీఎఫ్ సీక్వెల్ కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ఈ విషయంపై క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు హొంబలే ఫిల్మ్స్ అధినేత విజయ్ కిరంగదూర్.



ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ప్రభాస్ మూవీ 'సలార్' తర్వాత పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. హొంబలే ఫిల్మ్స్ నుంచి కేజీఎఫ్, కాంతార లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కేజీయఫ్-3పై అప్‌డేట్ ఇచ్చారు.

2018లో కన్నడ చిత్రంగా వచ్చి భారీ విజయం అందుకున్న చిత్రం కేజీయఫ్. దీనికి కొనసాగింపుగా ఈ ఏడాదే కేజీయఫ్ చాప్టర్-2 వచ్చి సందడి చేసింది. ఈ మువీ కూడా భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. కేజీఎఫ్-3 స్క్రిప్ట్ పనులు మొదలు పెట్టనున్నారని తెలిపారు. నీల్ వద్ద ఇప్పటికే స్టోరీ లైన్ రెడీగా ఉందని.. వచ్చే ఏడాది లేదా సలార్ పూర్తయిన వెంటనే ప్రారంభిస్తామని వెల్లడించారు.

## 'విడాకులు తీసుకున్నా.. మరో పెళ్లి చేసుకోవాలనుంది, ప్రేమకోసం తపిస్తున్నా'

సినీ నటి కరాటే కల్యాణి గురించి ప్రత్యకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు.

సినిమాల్లో ఆమె బోల్డ్ పాత్రల ద్వారా గుర్తింపు పొందిన కరాటే కల్యాణ్ బిగ్‌బాస్ 4 ద్వారా మరింత ఫేంను సంపాదించుకుంది. ముక్కుసూటిగా మాట్లాడే కల్యాణి పైకి గంభీరంగా కనిపిస్తున్నప్పటికీ మనసులో ఎంతో బాధ ఉందని చెబుతూ ఎమోషనల్ అయ్యింది. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తనకు జరిగిన అవమానాలు, మాజీ భర్తతో చేదు సంఘటనల్ని గుర్తు చేసుకొని కన్నీళ్లు పెట్టుకుంది.




బతుకుదెరువు కోసం సినిమాల్లో నటిస్తున్నాను. చాలామంది నాలో బాబీనే చూశారు. కానీ నాణానికి మరోవైపు కూడా ఉందని చాలామందికి తెలియదు. నేను రియల్‌లైఫ్‌లో ఎంతోమందికి సహాయం చేశాను. ఇక నా వ్యక్తిగత జీవితానికి వస్తే.. పెళ్లి చేసుకున్నాక ఎన్నో కష్టాలు అనుభవించాను. అతను పెట్టిన టార్చర్ మాటల్లో చెప్పలేను. ఎంత పీక్స్‌కు వెళ్లిందంటే.. బేగంపేట వద్ద నడిరోడ్డుపై నామీద బట్టలు లాగేసి దారుణంగా ప్రవర్తించాడు.

అందరూ చూస్తుండగానే ద్రౌపది వస్త్రాపహరణం జరిగింది. ఇంక చాలా జరిగాయి. అయినా అతడిలో మార్పు కనిపించలేదు. తర్వాత విడాకులు తీసుకున్నాం. ఇప్పటికీ నిజమైన ప్రేమకోసం తపిస్తున్నాను. మరో పెళ్లి చేసుకోవాలనుంది అంటూ చెప్పుకొచ్చింది.

## ఆ కోరిక తీరకుండానే కన్నుమూసిన కైకాల సత్యనారాయణ

యముండ.. అంటూ గర్జించిన కైకాల సత్యనారాయణ గొంతు ఇప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంది.

హీరోగా, విలన్‌గా, కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా.. ఇలా అన్నిరకాల పాత్రలు పోషించి నవరసాలను పండించిన ఆయన తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. యముడు, ఘటోత్కచుడు, కృష్ణుడు, దుర్యోధనుడు, రావణాసురుడు.. వంటి పౌరాణిక పాత్రల్లో జీవించేసిన కైకాల సత్యనారాయణ ఇక సెలవంటూ తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారు. ఏడు వందలకు పైగా సినిమాల్లో నటించిన ఆయనకు ఓ బలమైన కోరిక ఉండేదట. మల్టీస్టారర్ సినిమాల్లో నటించాలని తపించారట.




గతంలో నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు కలిసి నటించిన దేవుడు చేసిన మనుషులు చిత్రంలో కైకాల ముఖ్య పాత్ర పోషించారు. ఆ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ అయింది. ఆ తర్వాతి జనరేషన్ అయిన చిరంజీవి, బాలకృష్ణ మల్టీస్టారర్ మూవీ చేస్తే అందులో నటించాలని తెగ ఆరాటపడ్డారట. కానీ ఆ కోరిక తీరకుండానే కన్నుమూశారాయన. ఇక ఇటీవల జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్ జంటగా నటించిన ఆర్‌ఆర్‌ఆర్ మూవీ చూసి చాలా సంతోషించారట కైకాల. ఇలా చిరు, బాలయ్య కాంబినేషన్‌లో కలిసి నటిస్తే బాగుండనుకున్నారట.

## కైకాలను ఇంటికి భోజనానికి ఆహ్వానించారు: కృష్ణం రాజు భార్య

దిగ్గజ నటుడు కైకాల సత్యనారాయణ మృతితో ఇండస్ట్రీ తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

కడసారి ఆయనను కళ్లారా చూసి కంటనీరు పెట్టుకుంటున్నారు సెలబ్రిటీలు. సోషల్ మీడియా వేదికగా తారలు, రాజకీయ నేతలు, అభిమానులు ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. తాజాగా రెబల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్యామలా దేవి కైకాల మరణంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

"కైకాల సత్యనారాయణ గారు కాలం చేశారని తెలిసి చాలా బాధపడ్డాం. ఆయన భార్య, కుమార్తెలతో మేమంతా చాలా క్లోజ్‌గా, ఫ్యామిలీ ఫ్రెండ్స్‌లా ఉంటాం. ఆ మధ్య కృష్ణంరాజు గారు.. ఏం సత్యనారాయణ మా ఇంటికి వచ్చి భోజనం చేయాలి.. అని అడిగితే ఖచ్చితంగా వస్తానని, మీరే ఒక టైం చూసి చెప్పమన్నారు. కానీ ఆయన మా ఇంటికి రాలేకపోయారు. కైకాల సత్యనారాయణ కృష్ణంరాజుతో అనేక అద్భుత చిత్రాల్లో నటించారు. బొబ్బిలి బ్రహ్మన్న సినిమాలో కృష్ణంరాజు గారితో కలిసి కైకాల సత్యనారాయణ ఒక పాత్ర చేశారు, అది పూర్తిస్థాయి కామెడీతో సాగే పాత్ర. అలాంటి పాత్ర ఆయన ఒప్పుకోవడం చాలా గొప్ప విషయం.



లెజెండరీ నటుడైన కైకాల ఇలాంటి పాత్ర ఒప్పుకున్నాడంటే కేవలం అది నా మీద ఉన్న గౌరవమే అని కృష్ణంరాజు అంటూ ఉండేవారు. నవరసాలను పండించగల నవరస నటనా సర్వ భౌమ కైకాల సత్యనారాయణ గారు ఇప్పుడు మన మధ్య లేరంటే బాధగా ఉంది. ఈ ఏడాది ఇండస్ట్రీకి చెందిన లెజెండ్స్ దూరమవడం తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటు. కైకాల కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని తెలిపారు శ్యామల.

## ఐదేళ్లుగా అతడితో నటి సీక్రెట్ డేటింగ్!

'ప్యార్ కా పంచ్‌నామా' సినిమా హీరోయిన్ సోనాలి సెగల్ లవ్‌లో ఉందట. కానీ బయటకు మాత్రం అబ్బే, తనింకా సింగిలే అని చెప్తోంది. బీటౌన్‌లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం సోనాలి ఆశేష్ ఎల్ సంజనాని అనే వ్యక్తితో డేటింగ్ చేస్తుందట.

ఇతడు ఇండస్ట్రీకి చెందిన వ్యక్తి కాదు, ఎంటర్‌ప్రెన్యూర్. కాకపోతే అతడు ఇండస్ట్రీ సెలబ్రిటీలతో స్నేహం చేస్తుంటాడు.

ఇకపోతే వీరిద్దరి ప్రేమ ఇప్పటిది కాదని, నాలుగైదేళ్లుగా వీరి లవ్వాయణం నడుస్తోందని తెలుస్తోంది. కానీ ఈ విషయం బయటకు పొక్కకూడదనే వీరు బయటకు మీడియా కంట పడకుండా జాగ్రత్తపడ్డారు. అలాగే సోషల్ మీడియాలో కూడా జంటగా దిగిన ఫోటోలను పంచుకోలేదు. ఇకపోతే ప్రస్తుతం సోనాలి నూరాని చెహరె సినిమా చేస్తోంది. ఇందులో నవాజుద్దీన్ సిద్ధిఖీ, నుపూర్ సనన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989